www.aakshitha.com
People's voice
# ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

epaper.aakshitha.com




akshithanews akshithatelugudaily

సంపుటి : 15 సంచిక : 94 | ఆదివారం 12, జనవరి 2025 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | ఉత్తరాంధ్ర | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



## రాంలల్లాకు తొలి వసంతం

అయోధ్యలో కొత్త నిర్మించిన రామ మందిరంలో రామ్‌లల్లాను ప్రతిష్టాపన చేసి ఏడాది కావొస్తోంది. ఈ నేపథ్యంలో తొలి వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు గ్రీటింగ్స్ తెలిపారు. ఎక్స్ అకౌంట్‌లో ఆయన పోస్టు చేస్తూ.. భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికతకు గొప్ప వారసత్వంగా ఈ ఆలయం నిలుస్తుందని ఆయన అన్నారు.

వార్త 2లో

# సంక్రాంతికి.. పల్లె బాట

- జాతీయ రహదారులపై వాహనాల బారులు
- టోల్‌గేట్ల వద్ద గంటల తరబడి క్యూలు
- నగరం నుంచి ప్రత్యామ్నాయం
- మార్గాల్లో పంపించిన పోలీసులు
- మెట్రో రైళ్లు ఫుల్..బస్టాండ్లు కిటకిట

వివరాలు 2లో..





## సంక్రాంతి ఛార్జీల దోపిడీని సహించం

ప్రైవేట్ ట్రావెల్స్‌కు మంత్రి పొన్నం హెచ్చరిక

వివరాలు 2లో..



## భూభారతితో సమస్యలకు చెక్

2

## పేదలందరికి రేషన్ కార్డులు



ఖమ్మం, అక్షిత ప్రతినిధి :

కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి. జనవరి 26 నుంచి పేదలందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తామని అన్నారు. గడచిన పదేళ్లలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని..అభివృద్ధి జరగాలంటే ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యం అని ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎక్కడ ఎన్నికలు జరిగితే అక్కడ సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. గత ప్రభుత్వం పీకల వరకు అప్పులు పెట్టిపోయినప్పటికీ జనవరి 26న రైతు భరోసా కూడా ఎకరాకు 15 వేలు ఇవ్వబోతున్నామని అన్నారు పొంగులేటి. భూమి లేని ప్రతి నిరుపేద కుటుంబానికి రెండు విడుతలుగా 12 వేలు కూడా ఆరోజే ఇవ్వాబోతున్నామని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో నియమాలు పాటించకుండా కొండలకు, గుట్టలకు రైతుబందు ఇచ్చారని అన్నారు. కడుబీదవారికి మొదటి ప్రాధాన్యత గా ఇల్లు ఇవ్వాలని నిర్ణయించామని పొంగులేటి అన్నారు.



## సమాచారాన్ని తొక్కిపెట్టొద్దు ....కేటీఆర్

సుంకిశాల ఘటనపై విజిలెన్స్ నివేదికను సమాచార హక్కు చట్టం కింద ఇవ్వకుండా తొక్కిపెట్టడం దారుణం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు.

వార్త 2లో

# "కార్పోరేట్"కు ధీటుగా ఉస్మానియా ఆస్పత్రి

- నెలాఖరులోగా శంకుస్థాపన
- పలు నమూనాలు పరిశీలించిన సింఎం
- ఉస్మానియాపై అధికారులతో సమావేశం
- కార్పోరేట్‌కు ధీటుగా ఉండాలని రేవంత్ ఆదేశం
- ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సింఎం

2లో



ఈ నెలాఖరులోగా కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంపై శనివారం తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమిక్ష నిర్వహించారు. గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ శాఖ పరిధిలో ఉన్న ఆ స్థలాన్ని వైద్యఆరోగ్య శాఖకు వీలైనంత త్వరగా బదిలీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.





## హైదరాబాద్ తరవాత వరంగల్‌లో రియల్ బూమ్

క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

వార్త 2లో

## కబ్జా భూముల్లో దివ్యాంగుల కాలనీ కట్టాలి: బండి

సిరిసిల్ల, అక్షిత ప్రతినిధి :

ధరణి పేరుతో బిఆర్ఎస్ నాయకులు కొంపలు ముంచారని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపణలు చేశారు. కబ్జా భూములను స్వాధీనం చేసుకొని దివ్యాంగులకు కాలనీ కట్టాలని డిమాండ్ చేశారు. రాజన్నసిరిసిల్ల పర్యటనలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇష్టాను రీతిన మాట్లాడితే సమాజం గుర్తించదని, పదవి ప్రజలు పెట్టిన భిక్ష అని బండి సంజయ్ తెలిపారు. ధరణితో ఓ కుటుంబం లాభపడిందని, కబ్జా భూములు స్వాధీనం చేసుకోవడంలో అధికారులు వెనుకడుగు వేయొద్దని ఆయన కోరారు. ఈ విషయంలో మా సహకారం ఉంటుందని బండి స్పష్టం చేశారు.



## త్వరలో ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన

- పార్టీలో పనిచేసిన వారికే పదవులు
- సంక్రాంతి తరువాత మంత్రివర్గ విస్తరణపై స్పష్టత
- దానం నాగేందర్ వ్యాఖ్యలను పరిశీలిస్తున్నాం
- మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



వార్త 2లో

## వెంటనే స్వదేశానికి తిరిగొచ్చేయాలి.. మోడీ హెచ్చరిక

హైదరాబాద్ : అక్షిత ప్రతినిధి :



ఎన్ఆర్ఐలు వెంటనే స్వదేశానికి తిరిగొచ్చే యాలని బహిరంగంగా పిలుపునిస్తున్నానని ప్ర ధాని మోడీ అన్నారు. 'ప్రపంచం చాలా మారిపోతోంది. ఒకవేళ మీరు భారత్‌కు రాకపోతే రిగ్రెట్‌గా ఫీలవుతారు' అని హెచ్చరించారు. 'సీఎంగా ఉన్న నాకు 2005లో యుఎస్ వీసా నిరాకరించింది. భారత వీసా కోసం ప్రపంచం క్యూలో నిలబడే రోజు వస్తుందని అప్పుడే చెప్పా. ఇప్పుడు భారత్‌కు ఆ టైమ్ వచ్చేసింది. గత 2 దశాబ్దాల్లో దేశం చాలా పురోగతి సాధించింది' అని అన్నారు.

# సంక్రాంతి ఛార్జీల దోపిడీని సహించం

## ప్రైవేట్ ట్రావెల్స్‌కు మంత్రి పొన్నం హెచ్చరిక

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సంక్రాంతి పండగ సమయంలో ప్రయాణికులను ఇబ్బంది పెడితే సహించబోమని, బస్సులను సీజ్ చేస్తామని ప్రైవేటు బస్సుల యజమానులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. అదనపు ఛార్జీల పేరిట ప్రయాణికులను దోపిడీకి గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, రెగ్యులర్ ఛార్జీలనే వసూలుచేయాలని ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. 'ప్రైవేటు బస్సుల యజమానులు అదనంగా ఛార్జీలు వసూలు చేస్తే ప్రయాణికులు రవాణా శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలి. ఆర్టీసీ అధికారులు రహదారులపైనే ఉండి తనిఖీలు చేపట్టాలి. సంక్రాంతి పండగ నేపథ్యంలో టీజీఎస్ఆర్టీసీ 6,432 ప్రత్యేక బస్సులు నడిపిస్తోంది. అవసరమైతే మరిన్నింటిని నడిపేందుకు ఆర్టీసీ అధికారులు సిద్ధంగా ఉండాలి' అని పేర్కొన్నారు. ప్రయాణికుల నుంచి అదనపు ఛార్జీలు వసూలు చేసే ప్రైవేట్ బస్సులపై కఠిన చర్యలు తీసుకుంటామని రవాణా శాఖ కమిషనర్ సురేంద్రమోహన్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. 'పర్మిట్ నిబంధనలను ఉల్లంఘించినా, సరకు రవాణా చేసినా ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై చర్యలు తప్పవు. ఈ విషయమై వారం రోజుల పాటు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తాం. ప్రైవేటు బస్సులపై ఇప్పటికే 150 కేసులు నమోదు చేశాం' అని వివరించారు.

# రాంలల్లాకు తొలి వసంతం

## ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

: అయోధ్యలో కొత్త నిర్మించిన రామ మందిరంలో రామ్‌లల్లాను ప్రతిష్టాపన చేసి ఏడాది కావొస్తోంది. ఈ నేపథ్యంలో తొలి వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు గ్రీటింగ్స్ తెలిపారు. ఎక్స్ అకౌంట్‌లో ఆయన పోస్టు చేస్తూ.. భారతీయ సంస్కృతి, ఆధ్మాత్మికతకు గొప్ప వారసత్వంగా ఈ ఆలయం నిలుస్తుందని ఆయన అన్నారు. ఎన్నో శతాబ్దాల త్యాగాలు, పోరాటాల ద్వారా ఆలయాన్ని నిర్మించినట్లు చెప్పారు. నూతన భారత్‌ను నిర్మించే అంశంలో ఈ దివ్య, భవ్య అయోధ్య రామాలయం దేశ ప్రజలకు ప్రేరణగా నిలుస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు.

# సమాచారాన్ని తొక్కిపెట్టొద్దు : కేటీఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సుంకిశాల ఘటనపై విజిలెన్స్ నివేదికను సమాచార హక్కు చట్టం కింద ఇవ్వకుండా తొక్కిపెట్టడం దారుణం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఒక నిర్మాణ సంస్థ చేసిన ఘోర తప్పిదాన్ని.. దేశ రక్షణకు సంబంధించిన సమాచార హక్కు సెక్షన్లతో ముడిపెట్టి దాచడం మరింత విడ్డూరమని కేటీఆర్ ధ్వజమెత్తారు. మేఘా సంస్థను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలనే కమిటీ రిపోర్ట్‌ను ప్రభుత్వం రహస్యంగా ఉంచడానికి ప్రధాన కారణం సీఎం రేవంత్ మేఘా కృష్ణారెడ్డికి మధ్య కుదిరిన చీకటి ఒప్పందమే అని కేటీఆర్ పేర్కొన్నారు. సుంకిశాలలో మేఘా సంస్థ నిర్లక్ష్యం వల్ల రిటైనింగ్‌వాల్ కూలి రూ. 80 కోట్ల ప్రజాధనానికి నష్టం వాటిల్లింది. హైదరాబాద్‌లో పెరుగుతున్న తాగునీటి అవసరాలు తీర్చే సంకల్పానికి గండిపడింది. నిర్మాణ లోపం బయట పడుతుందనే భయంతోనే కమిటీ నివేదికను బహిర్గతం చేయడానికి కాంగ్రెస్ సర్కారు జంకుతోంది. సమాచారాన్ని దాచడం అంటే జరిగిన తప్పును ఒప్పుకున్నట్టే కదా అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేఘా సంస్థను ఈస్ట్ ఇండియా కంపెనీ అని దుమ్మెత్తిపోసిన రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ప్లేటు ఫిరాయించారు. తన జేబు సంస్థగా మార్చుకుని ఢిల్లీ పెద్దల ధనదాహాన్ని తీర్చేందుకు పావుగా వాడుకుంటున్నారు. బ్లాక్‌లిస్టులో పెట్టాల్సిన మేఘా సంస్థకు, మంత్రి పొంగులేటికి చెందిన రాఘవ కంపెనీకి రూ.4,350 కోట్ల కొండగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును (%ుబఱఎ జూతీశీ%బశీ%) కేక్ కోసినట్టు చెరిసగం పంచిపెట్టి భారీ కుంభకోణానికి తెరతీశారు. ఇప్పటికైనా సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలను మానుకోవాలని, సుంకిశాల ఘటనపై ప్రభుత్వం చేపట్టిన విచారణ నివేదికను బహిర్గతం చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు.

# భూభారతితో సమస్యలకు చెక్

## కెసిఆర్ ఇష్టానుసారంతో ధరణి సమస్యలు

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ఇందిరమ్మ ఇళ్లలో గిరిజనులకు అధిక ప్రాధాన్యం ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. తన గెలుపులో గిరిజనుల పాత్ర అధికంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పది శాతం రిజర్వేషన్లు అమల్లోకి రావడంలో తన కృషి కూడా ఉందని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి తండాలో గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనం ఏర్పాటు చేస్తామని తెలిపారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా భూ భారతి చట్టం రూపుదిద్దుకుంటుదన్నారు. భూ భారతిని గవర్నర్ కూడా ఆమోదించారని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం ఇష్టారీతిన ధరణి అమలు చేసిందని.. కనీస నిబంధనలు కూడా లేకుండా ధరణి అమలు చేశారని తెలిపారు. ఫిబ్రవరి 15 లోగా భూ భారతి రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి వస్తుందని అన్నారు. 2029లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని.. తెలంగాణలో కూడా కాంగ్రెస్ అధికారం లోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయ కూలీలకు కూడా ఆర్థిక సాయం ఇవ్వడం గొప్ప విషయమని చెప్పారు. అందరికీ తెల్ల రేషన్ కార్డులు అందిస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 కిలోల సన్న బియ్యం ఇస్తుందని ప్రకటించారు. రాజకీయంగా కూడా అందరికీ సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. అటవీ హక్కుల ప్రకారం మిగిలిన గిరిజనులకు భూములు ఇస్తామని మాటిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అందరం కలసి పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఒడిదుడుకుల కారణంగా ఒకటి రెండు హామీల అమలు ఆలస్యం అయిందని అన్నారు. త్వరలోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. భూమి లేని నిరుపేద కుటుంబాన్ని ఒక యూనిట్‌గా ఎంపిక చేస్తున్నామని అన్నారు.

# హైదరాబాద్ తరవాత వరంగల్‌లో రియల్ బూమ్

## క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**వరంగల్, అక్షిత ప్రతినిధి :**

హనుమకొండ జిల్లాలో 3వ ఎడిషన్ క్రెడాయి వరంగల్ ప్రాపర్టీ షోను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. క్రెడాయి ప్రాపర్టీ షో మూడవ ఎడిషన్ వరంగల్ లో విజయవంతంగా నిర్వహిస్తున్న క్రెడాయి ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. హైదరాబాద్ తరువాత వరంగల్, హనుమకొండ, కాజీపేట మూడు సిటీ లు కలిసి అభివృద్ధిలో దూసుకుపోతున్నాయన్నారు.. ఇటీవలే ఈ ప్రాంతంలో ఆరు వేల కోట్లతో ముఖ్యమంత్రి అభివృద్ధి పనులు చేపట్టారని, ప్రాపర్టీ షో జరుగుతుంది అంటే వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంత వాసులు తాము కోనాలనుకున్న ప్రాపర్టీ ఎక్కడికో వెళ్లకుండా ఇక్కడే మనకి నచ్చింది తీసుకోవచ్చన్నారు . ఉత్తర దక్షిణ భారతదేశంలో కలిపే రైల్వే జంక్షన్లు వరంగల్ లో ఉన్నాయని, రాబోయే కాలంలో వరంగల్ నగరానికి ఎయిర్‌పోర్ట్ రాబోతుందని, వైద్య రంగంలో కాకతీయ మెడికల్ కాలేజి ఎంజీఎం లాంటి ప్రభుత్వ హాస్పిటల్ లు ఉన్నాయన్నారు. కాకతీయ యూనివర్సిటీ , నిట్ లాంటి విద్యాసంస్థలు ఉన్నాయని, టెంపుల్ టూరిజం లో సమ్మక్క సారలమ్మ ఆలయం , రామప్ప ఆలయం ,వెయ్యి స్థంభాల గుడి ఉన్నాయన్నారు. వరంగల్ హనుమకొండ కాజీపేట లో మరింత అభివృద్ధి చెందడానికి చుట్టూ జాతీయ రహదారులు ఉన్నాయని, క్రెడాయి అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోతానన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ ఛైర్పర్సన్ బండా ప్రకాశ్ , ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,వరంగల్ మేయర్ గుండు సుధారాణి,కూడా ఛైర్మన్ ,ఇనగాల వెంకట్ రామిరెడ్డి , క్రెడాయి ప్రతినిధులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి.. పల్లె బాట

## జాతీయ రహదారులపై వాహనాల బారులు

## టోల్‌గేట్ల వద్ద గంటల తరబడి క్యూలు

## నగరం నుంచి ప్రత్యామ్నాయ మార్గాల్లో పంపించిన పోలీసులు

## మెట్రో రైళ్లు ఫుల్..బస్టాండ్లు కిటకిట

**హైదరాబాద్/విజయవాడ, అక్షిత ప్రతినిధి :**

సంక్రాంతి పండగ సందర్భంగా నగరవాసులు వాహనాల్లో సొంతూళ్లకు క్యూకట్టడంతో.. దాదాపు అన్ని రూట్లలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఏటా ఇదేతంతు కనిపించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీనికితోడు విజయవాడ రహదారిలో రిపేర్లు కూడా వాహనదారులకు పరీక్ష పెట్టాయి. పెద్ద సంఖ్యలో వాహనాలు రోడ్డెక్కడంతో ఆయా ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. శనివారం నుంచి సెలవులు ప్రారంభం కావడంతో ఇటు విజయవాడ, అటు వరంగ్ల, ఇటు నిజామాబాద్రూట్లలో రద్దీ పెరిగింది. సొంత కార్లలో బయలుదేరిన వారికి ట్రాఫక్ జామ్ చీకాకు తెప్పించింది. టోల్‌గేట్ల వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరుతున్నాయి. దీంతో టోల్‌గేట్ల వద్ద రద్దీ లేకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వాహనాలను దారి మళ్లించారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఆధ్వర్యంలో పండగ రద్దీ నివారణకు చర్యలు తీసుకున్నారు. సంక్రాంతి పండగ నేపథ్యంలో హైదరాబాద్ నగరవాసులు స్వగ్రామాలకు బయలుదేరారు. వరుస సెలవులు ఉండటంతో సొంతూళ్లకు తరలివెళ్లారు. మరోవైపు పండగకు వెళ్లే వారితో మెట్రో రైళ్లలో రద్దీ నెలకొంది. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ఎల్బీనగర్, మియాపూర్, సికింద్రాబాద్, ఎంజీబీఎస్, జేబీఎస్ తదితర ప్రాంతాలకు చేరుకునేందుకు మెట్రో రైళ్లలో ప్రయాణిస్తున్నారు. మియాపూర్, రాయదుర్గం, జేఎన్టీయూ, అమీర్‌పేట్, ఎంజీబీఎస్, పరేడ్ గ్రౌండ్స్, సికింద్రాబాద్, ఎల్బీనగర్, ఉప్పల్ తదితర స్టేషన్ల వద్ద రద్దీ నెలకొంది. సంక్రాంతి సెలవులు వచ్చాయంటే చాలు సొంతూళ్లకు పయనమవుతారు. ఈ క్రమంలో.. హైదరాబాద్–విజయవాడ రహదారిపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. హైదరాబాద్ నుంచి పల్లెలకు వాహనాలు బారులు తీరాయి. ప్రతీసారి ఉన్నట్లే భారీ వాహనాల రద్దీతో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతుంది. సంక్రాంతి సందర్భంగా సొంత ఊర్లకు పయనమైన వాహనాలతో టోల్ ప్లాజాల దగ్గర వాహనాల రద్దీ కొనసాగుతోంది. గత రాత్రి నుంచి ఇప్పటివరకు కూడా టోల్ గేట్స్ దగ్గర వాహనాల తాకిడి భారీగా ఉంది. జగ్గయ్యపేట దగ్గర చిలకల్లు, నందిగామ దగ్గర కీసర, గన్నవరం దగ్గర పొట్టిపాడు చెక్ పోస్టుల దగ్గర వాహనాల రద్దీ నెలకొంది. దీంతో సాధారణ రోజుల కంటే ఎక్కువ గేట్లను అందుబాటులో తెచ్చి వాహనాలను అనుమతి పంపిస్తున్నారు. రోజుకి సాధారణ రోజుల్లో 15 వేల వాహనాలు టోల్ గేట్ల నుంచి బయటకు వెళు_ండగా.. ఇప్పుడు పండగ సీజన్ కావటంతో వాటి సంఖ్య 40,000 వరకు ఉంటుందని టోల్ గేట్ సిబ్బంది చెబుతున్నారు. వివిధ మార్గాల నుంచి వస్తున్న వాహనాలతో విజయవాడ నగరంలో ఫుల్ ట్రాఫిక్ జామ్ అవుతుంది.. ఇతర ప్రాంతాల నుంచి విజయవాడ వైపుకు వస్తున్న వాహనాలతో నగరంలోని ప్రధాన రహదారులు కిక్కిరిసి పోతున్నాయి. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో రోడ్డుపై రెండు వైపులా భారీగా వాహనాలు నిలిచిపోతున్నాయి. వారధి వైపు నుంచి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, ఉభయ గోదావరి జిల్లాల వాహనాలు నగరంలోకి వస్తున్నాయి. అదే విధంగా హైదరాబాద్ హైవే నుంచి నగరంలోకి వచ్చి ఉభయ గోదావరి, విశాఖ వైపుకు భారీగా వాహనాలు తరలి వెళ్తున్నాయి. దీంతో వేల సంఖ్యలో వాహనాలు నగరం లోకి రావటంతో ట్రాఫిక్ తో రోడ్లు నిండిపోయాయి. ప్రయాణికులతో హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై శనివారం ఉదయం రద్దీ పెరిగింది. అబ్దులాపూర్‌మెట్ ఓఆర్ఆర్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. అబ్దుల్లాపూర్‌మెట్ నుంచి కొత్తగూడెం వరకు వాహనాలు నెమ్మదిగా కదిలాన్నాయి. చౌటుప్పల్ పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరాయి. సిబ్బంది 10 టోల్‌బూత్‌ల ద్వారా ఏపీ వైపు వెళ్తున్న వారిని పంపిస్తున్నారు. హైదరాబాద్ వైపు వచ్చే వారిని 6 గేట్ల ద్వారా పంపిస్తున్నారు. చౌటుప్పల్ కూడలిలో అండర్‌పాస్ నిర్మాణ పనుల వల్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఆదివారం కూడా రద్దీ మరింత పెరుగుతుందనే అంచనాలున్నాయి. రద్దీ దృష్ట్యా ప్రత్యామ్నాయ మార్గాలను పోలీసులు సూచిస్తున్నారు. మరోవైపు ప్రయాణికులతో ఎంజీబీస్, జేబీఎస్, దిల్‌సుఖ్ నగర్ బస్టాండ్లు, ఎల్బీ నగర్ కూడలి రద్దీగా మారాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లాలోని కీసర టోల్‌ఎ÷–లాజా వద్ద రద్దీ నెలకొంది. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. విజయవాడ వైపు వెళ్లే కార్లు, ఇతర వాహనాలతో నందిగామ వై జంక్షన్ వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వంతెన నిర్మాణం, అనుబంధ సర్వీస్ రోడ్డు నిర్మాణం కారణంగా రద్దీ పెరిగింది.

# త్వరలో ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన

## పార్టీలో పనిచేసిన వారికే పదవులు

## సంక్రాంతి తరవతా మంత్రివర్గ విస్తరణపై స్పష్టత

## దానం నాగేందర్ వ్యాఖ్యలను పరిశీలిస్తున్నాం

## మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్,**

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని త్వరలో ప్రకటిస్తామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ వెల్లడించారు. నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ఛైర్మన్ నరేందర్‌రెడ్డి పేరు చాలా మంది చెప్పారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్రపక్షాలకు మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. శనివారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యాఖ్యలను పరిశీలించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామన్నారు. అందరి రిపోర్టు కేసీ వేణుగోపాల్ వద్ద ఉందన్నారు. పార్టీ నేతలందరూ వచ్చే 20 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని గట్టిగా హెచ్చరించారని చెప్పారు. ఈ నెలాఖరుకు పార్టీలో అన్ని కమిటీలు వేస్తామని, పనిచేసిన వారందరికీ పదవులు ఇస్తామని స్పష్టం చేశారు. పనిచేసిన నాయకులకే పదవులు వస్తాయన్నారు. కార్పొరేషన్ పదవుల భర్తీ ఈ నెలాఖరుకి పూర్తవుతుందని తెలిపారు.తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక కామెంట్స్ చేశారు. మంత్రి వర్గ ఎప్పుడు ఉంటోందో తేల్చిచెప్పారు. అలాగే కాంగ్రెస్‌లో చేరికలు కూడా జోరుగా ఉంటాయన్నారు. గ్యాడ్ర్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు సంబంధించి ప్రకటన ఉంటుందని తెలిపారు. సంక్రాంతి తర్వాత మంత్రివర్గ విస్తరణ చేస్తామని ప్రకటించారు. అలాగే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు చేస్తున్నామని.. సంకాంత్రి తర్వాత చేరికలు ఉంటాయని వెల్లడించారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్ర పక్షాలకు మద్దతు ఇస్తామన్నారన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని రెండు, మూడు రోజుల్లో ప్రకటిస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని చెప్పారు. అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ప్రసన్న హరికృష్ణ, మాజీ అధికారి గంగాధర్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు వెల్లడించారు.కాగా.. గత కొద్దినెలలుగా తెలంగాణ కేబినెట్ విస్తరణపై జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది డిసెంబర్‌లోనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని అంతా భావించారు. ఈ మేరకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి వెళ్లి హైకమాండ్ పెద్దలతో చర్చలు కూడా జరిపారు. డిసెంబర్‌లోనే మంత్రి వర్గ విస్తరణ ఖాయమని అప్పట్లో మంత్రులు కూడా ప్రకటనలు చేశారు. యితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో ఉండగా.. ఈ నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్‌కు వెళ్లనున్నారు. ఈ క్రమంలో రేవంత్ పర్యటన నేపథ్యంలో కేబినెట్ విస్తరణ మరింత ఆలస్యం కానుందని కాంగ్రెస్ వర్గాలే చెప్పుకొచ్చారు. ఇప్పుడు అనూహ్యంగా టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్వయంగా మంత్రి వర్గ విస్తరణపై ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది.

# "కార్పొరేట్"కు ధీటుగా ఉస్మానియా ఆస్పత్రి

## నెలాఖరులోగా శంకుస్థాపన

## పలు నమూనాలు పరిశీలించిన సిఎం

## ఉస్మానియాపై అధికారులతో సమావేశం

## కార్పోరేట్‌కు దీటుగా ఉండాలని రేవంత్ ఆదేశం

## ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సిఎం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఈ నెలాఖరులోగా కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంపై శనివారం తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసు కున్నారు. పోలీస్ శాఖ పరిధిలో ఉన్న ఆ స్థలాన్ని వైద్యఆరోగ్య శాఖకు వీలైనంత త్వరగా బదిలీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రెండు శాఖల మధ్య భూ బదలాయింపు పక్రియ, ఇతర పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన నిర్మాణాలకు సంబంధించిన నమూనా మ్యాప్ లను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అధికారులు సూచించిన మ్యాప్ లలో పలు మార్పులు, చేర్పులను సూచించారు. అన్ని రకాల ఆధునిక వసతులతో ఉండేలా ఆసుపత్రి నిర్మాణం ఉండాలన్నారు సీఎం. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నమూనాలను రూపొందించాలని సూచించారు. భవిష్యత్తులో రోడ్డు విస్తరణ, ప్లై ఓవర్ లాంటి నిర్మాణాలు చేపట్టినా ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా ముందుచూపుతో డిజైన్లను రూపొందించా లన్నారు. అత్యాధునిక వసతులతో పాటు రోగుల సహాయకులు సేదతీరేందుకు గ్రీనరీ, పార్క్ లాంటి సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా అత్యాధునిక వసతులతో ఆసుపత్రి నిర్మాణం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవనాలు, ఇతర నమూనాలకు సంబంధించి పూర్తిస్థాయి డిజైన్లను రూపొందించాలన్నారు. ఈ నెలాఖరులోగా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భగా గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించి శాఖల మధ్య భూ బదలాయింపు పక్రియ, ఇతర పనులను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన ఉస్మానియా ఆసుపత్రి, ఇతర నిర్మాణాలకు సంబంధించి నమూనా మ్యాప్ లను సీఎంకు వివరించిన అధికారులు. పలు మార్పులు, చేర్పులను రేవంత్ రెడ్డి సూచించారు. సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సీఎం.. ప్రతి ఒక్కరూ ఊరెల్లి నలుగురితో కలవాలి.. ఇక, రాబోయే 50 ఏళ్ల కాలానికి గాను అవసరాలను అంచనా వేసి కొత్త ఆసుపత్రిని నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆసుపత్రికి నలువైపులా రహదారులు ఉండేలని చూడాలన్నారు. చికిత్స కోసం అన్ని జిల్లాల నుంచి ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా కనెక్టివిటీ రోడ్లను డెవలప్ చేయాలని సూచించారు. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాలను రూపొందించాలన్నారు. ఈ నెలాఖరులోగా ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.



# నకిలీ పాస్ బుక్ తో అక్రమంగా భూమి కబ్జా

## సూర్యాపేట నడిబొడ్డులో కోట్లాది రూపాయలకు వల

### మీడియా సమావేశంలో బాధితుడి గుండపనేని సుధాకర్ రావు ఆవేదన

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**



అధికార పార్టీలో ఉంటే తాను ఏం చేసినా చెల్లుతుందని కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రభుత్వ విప్పు ఫేస్ పాస్ బుక్ తో డాక్యుమెంట్ను సృష్టించి అక్రమంగా భూమిని కబ్జా చేసి కంచెవేసిఆక్రమించుకోబోతుండగా నిజమైన యజమాని గుండపనేని సుధాకర్ రావు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్లో 232 సర్వే నెంబర్లు 50 గుంటల భూమిని తాను 1990లో కొనుగోలు చేసినట్లు తెలిపారు. 2010లో రిటైర్డ్ ఎమ్మార్వో సుందర్ జారీ చేసిన ఫేక్ పాస్బుక్ తో అక్రమ డాక్యుమెంటేషన్ చేయించుకుని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు గా బాధ్యతాయుతమైన పదవిలో ఉండి తమ భూమి పైకి వచ్చి ఆక్రమించుకుంటు దౌర్జన్యం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు పాసుబుక్కును రద్దు చేస్తూ నాటి ఉమ్మడి జిల్లా కలెక్టర్ శ్యామ్ రిజ్వే రిజిస్ట్రేషన్ కార్యాలయానికి ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ విషయమై 2016లో ఇలాగే డాక్టర్ తమ భూమిపైకి రాగా ఆయనపై ఎఫ్ ఐ ఆర్ నమోదు అయినట్లు తెలిపారు. ప్రస్తుతం అధికార పార్టీని అడ్డం పెట్టుకొని ప్రభుత్వ విప్ గా కొనసాగుతున్నానని ఎవరి భూమియిన తాను కబ్జా చేయవచ్చని దురాలోచనతో తమ భూమి పైకి వచ్చాడని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు ప్రజా ప్రతినిధి వారం రోజులుగా తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు. ఈ విషయమై తమ భూమిని అక్రమంగా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న వ్యక్తి పై ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ కు ఫిర్యాదు చేయనున్నట్లు వివరించారు. సదరు భూమికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు మా పేర ఉన్నాయని మేము మా కుమార్తె చదువు కోసం లోన్ కూడా తీసుకున్నట్లు వివరించారు. ప్రస్తుతం ఆ భూమి తనదంటూ ఆక్రమించుకోవడానికి ప్రయత్నించడం అన్యాయం దుర్మార్గం అన్నారు. అధికారంలో ఉన్నామని ఏమి చేసినా నడుస్తుందని అనుకుంటున్నారని అది సరికాదని అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ సిబ్బందికి కృతజ్ఞతలు





**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్తా లో పలు ప్రాంతాల్లో చెత్త పేరుకు పోయి, దుర్గంధం తో దోమలు ఎక్కువ య్యాయని పిర్యాదు చేయగా వెంటనే స్పందించి దోమల మందు, ఫాగింగ్ చేసిన మున్సిపల్ సిబ్బందికి బిజెపి నాయకులు గణేష్ ముదిరాజ్ ప్రత్యేక స్పందించిన మున్సిపల్ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎంపీ చామల ని విమర్శించే స్థాయి రావుల శ్రీధర్ రెడ్డి కి లేదు

### – రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గాదె శోభారాణి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



నల్గొండ జిల్లా శాలిగౌరారం ముద్దు బిడ్డా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ని విమర్శించే స్థాయి బిఆర్ ఎస్ నేత రావుల శ్రీధర్ రెడ్డి కి లేదని రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గాదె శోభారాణి అన్నారు. విద్యార్థి నాయకునిగా, యువజన కాంగ్రెస్ నాయకునిగా పనిచేసిన చామల కిరణ్ కుమార్ రెడ్డి అనేక ఆటుపోట్లను,లాఠీ దెబ్బలను తట్టుకుని, రాజకీయాలలో పైకి ఎదిగారని, చామల కిరణ్ కుమార్ రెడ్డి విద్యార్థి దశలో రాజకీయాలకు వచ్చినప్పుడు రావుల శ్రీధర్ రెడ్డి రాజకీయాలంటే ఏంటో కూడా తెలవదన్నారు.కేవలం కేటీఆర్ ,కేసీఆర్ మెప్పుకోసం శ్రీధర్ రెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పై అసమర్ధ ఆరోపణలు చేస్తే ప్రజల సహించారని హెచ్చరించారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో పోటీ పడడం నక్కకు నాగలోకానికి ఉన్న తేడాగా ఉందన్నారు.

# పల్లె బాట పట్టిన పట్నం వాసులు

## వాహనాలతో రద్దీగా మారిన టోల్ ప్లాజాలు

**నల్గొండ బ్యూరో అక్షిత**



నల్గొండ జిల్లా వ్యాప్తంగా పంతంగి, కొర్లపాడు మరియు మాడ్గులపల్లి టోల్ ప్లాజాల వద్ద వరుసగా ఐదు రోజులు సెలవు దినాలు కావడంతో పట్టణం నుంచి పల్లెబాట పట్టిన పట్నం వాసులు దీంతో జాతీయ రహదారులు అలాగే టోల్ ప్లాజాల వద్ద కూడా పండుగ వాతావరణం మొదలైంది దీంతో జాతీయ రహదారిలో కిరువైపులా ఉన్న హెటల్స్ అన్ని కిక్కిరిసిపోవడంతో అహ్లాదకర వాతావరణం ఏర్పడింది దీంతో పంతంగి టోల్ వద్ద పన్నెండు టోల్ గేట్లను,కొర్లపాడ్ వద్ద ఎనిమిది టోల్ గేట్లను ఓపెన్ చేసి ట్రాఫిక్ ను క్లియర్ చేస్తున్న టోల్ సిబ్బంది జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనదారులకు టూ వీలర్ పై ప్రయాణించే వారందరిని దృష్టి లో పెట్టుకొని కొన్ని అనివారి వార్య కారణాలతో అనుకోకుండా అకస్మాత్తుగా ప్రమాదం చోటు చేసుకుంటే ఆ సంఘటన పై ముందస్తు చర్యగా పోలీసు యంత్రాంగం,టోల్ యాజమాన్యం మరియు సిబ్బంది సహకారంతో రహదారిపై ప్రతి ముప్పై కిలోమీటర్లకు ఒక క్రేన్ ను ఒక హైవే అంబులెన్సును ఒక టోయింగ్ వాహనాన్ని కూడా అందుబాటులో ఉంచామని తెలిపారు గతంలో సంక్రాంతి పండుగ సందర్భంగా వాహనాల రాకపోకలతో పోలిస్తే ఈ సంవత్సరం వాహనాల రద్దీ చాలా ఎక్కువైందని ఒక్క రోజు శుక్రవారం తెల్లవారుజామున పంతంగి టోల్ లో సుమారు యాభై ఐదు వేల వాహనాలు వచ్చినట్లు కొర్లపాడ్ టోల్ లో సుమారు ఇరవై ఏడు వేలు వాహనాలు వెళ్లినట్లుగా టోల్ సిబ్బంది తెలిపారు ఇంకా రద్దీ పెరిగే అవకాశం ఉంటుంది కాబట్టి కొర్లపాడ్ టోల్ ప్లాజాలో వాహనదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండటానికి అదనంగా సిబ్బంది ని తీసుకోవటం జరిగింది అలాగే ట్రాఫిక్ భారీ కేడ్లతో వాహన దారులకు సూచన బోర్డులను కూడా ఏర్పాట్లు చేశామన్నారు ఎలాంటి అసౌకర్యములు కలిగిన టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం తెలుపాలని టోల్ అధికారులు ఇమ్రాన్,రవి వాహన దారులకు మనవి చేశారు

# సంక్రాంతి శోభతో కళకళలాడిన స్మార్ట్ కిడ్జ్ పాఠశాల

### పాఠశాల ప్రాంగణంలో భోగి

### సంక్రాంతి కనుమ పండుగల సంబురాలు

### హరిదాసు కీర్తనలు గొబ్బెమ్మలు రంగవల్లులతో కోలాహలం.





**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

సంక్రాంతి పర్వదిన శోభతో స్మార్ట్ కిడ్జ్ పాఠశాల శనివారం కళకళలాడింది.తెలుగు లోగిళ్లలో ప్రధానమైన పెద్ద పండుగ సంక్రాంతి పర్వదిన సంబురాలు స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఆనందోత్సవాలతో నిర్వహించారు.తెలుగుదనం సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ ప్రకృతి పండుగ సంక్రాంతి ని పాఠశాల విద్యార్థులు హుషారుగా నిర్వహించారు.పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులతో శోభాయమానంగా తీర్చిదిద్ది గొబ్బెమ్మలను నవధాన్యాలతో గౌరీ మాతతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.హరిదాసు కీర్తనలు డు డూ బసవన్నల ఆటపాటలతో గాలిపటాలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. భోగి పర్వదిన వేడుకలలో భోగి మంటలు వేసి భోగి కుండల్లో పొంగలి వండి అందరికీ పంచి చిన్నారులకు భోగి పండ్లు పోసే సన్నివేశాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ధాన్య రాశులతో పాడిపంటలతో కుటుంబ సభ్యులు సరదాగా సంబురంగా జరిపుతూ ఎడ్ల పందాలు కోడిపందాలతో హుషారుగా నిర్వహించే సంక్రాంతి పర్వదిన సంబురాలు సన్నివేశాలు అందరినీ హూషారెత్తించాయి. రైతన్నలు జీవన నేస్తాలతో జరుపుకునే కనుమ పర్వదిన సంబురాలు అందరినీ అబ్బురపరచాయి.పాఠశాల చిన్నారులు బొమ్మల కొలువు పెట్టి మూడు పర్వదినాల వేడుకలను సంబురాల సంక్రాంతి ఉత్సవాలను నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తెలుగింటి పర్వదినాలలో సంక్రాంతి పర్వదినానికి ప్రముఖ ప్రాధాన్య స్థానం ఉందన్నారు. చిన్నారుల నుంచి మొదలుకొని అన్ని వయసులవారు సంక్రాంతి సంబరాలలో పాల్గొని కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా అందరూ కలిసిమెలిసి ఈ ప్రకృతి పండుగను జరుపుకునే సాంప్రదాయం అనాదికాలం నుంచి ప్రతి ఒక్కరిని చైతన్యం చేస్తుందని తెలియజేశారు. మూడు పండుగలు కలిసిన పెద్ద పండుగ సంక్రాంతి సంబరాలు పల్లె పట్టణం తారతమ్యం లేకుండా ఇంటింటా కోలాహలంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# సమన్వయంతో పని చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డా,రవీంద్ర నాయక్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా ఐఎంఏ హాల్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతన వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో ఐఎంఏ హాల్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినడైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డా,బీ రవీంద్ర నాయక్ సమావేశమును ఉద్దేశించి ప్రోగ్రాం అధికారుల నుండి నివేదికలు తెలుసుకొని జిల్లాలో నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాలపై, చేయవలసిన సేవలపై, ఉద్యోగుల పాత్ర పై, విశ్లేషణాత్మకంగా వివరించాడు.లెప్రసీ కార్యక్రమం గురించి సిబ్బంది అందిస్తున్న సేవలు గురించి మిగతా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా మాస్ మీడియా ద్వారా ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్ బిహేవియరల్ కమ్యూనికేషన్ ద్వారా ప్రజలను ఆరోగ్య సమస్యలకు గురికాకుండా చేయడానికి జిల్లా ఉప మాస్ మీడియా అధికారి ద్వారా సిబ్బంది సమన్వయ పరచుకొని ప్రజలలో అవగాహన కల్పించాలని కోరినారు. డి ఏం,హెచ్,ఓ. మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి అందరము సమన్వయంతో పని చేస్తామని , సూచనలను సిబ్బందికి వివరించి ఉన్నత ఫలితాలు రాబట్టి ఆరోగ్య జిల్లాగా మారుస్తామని తెలిపినారు. ఈ కార్యక్రమములో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పద్మశ్రీ ,డాక్టర్ రవీందర్, డాక్టర్ విజయ్ కుమార్, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మోహన్ సింగ్ వైద్యాధికారులు ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ నర్సింహారెడ్డి డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఇన్చార్జి డిపిహెచ్ఎన్ఓ జ్ఞాన సుందరి ,ఎస్ ఓ విజయలక్ష్మి ,డి పీ ఎంవోస్ ,సిబ్బంది పాల్గొన్నారు.



# తిరుపతి తొక్కిసలాట మృతులకు నివాళులు

## ఓయూలో కొవ్వొత్తుల ప్రదర్శన

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఎదుట చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షుడు, ఓయూ పీహెచ్డీ స్టూడెంట్ తలారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తిరుపతి తొక్కిసలాటలో మృతి చెందిన మృతి చెందిన 6 గురు భక్తులకు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ ఘటనను రాజకీయాలు పులమటం బాధాకరంగా ఉందన్నారు. ఏపీ ప్రభుత్వం, టిటిడి అధికారులు వెంటనే రంగంలోకి దిగారని , చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. అలసత్వం వహించిన అధికారులపై చర్యలు చేపట్టారని గుర్తు చేశారు.ఈ ఘటనను ప్రభుత్వ తప్పిదంగా అపాదించారదని కోరారు. ఇప్పటికే టిటిడి పాలక మండలి పాలక మండలి మృతి చెందిన 6 భక్తులకు రూ 25 లక్షల సహాయం, వారి పిల్లలకు చదువు, కుటుంబ సభ్యులల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని తీవ్రంగా గాయపడ్డ ఇద్దరు భక్తులకు రూ 5 లక్షల చొప్పున మరియు గాయపడ్డ 31 మంది క్షతగాత్రులకు, రూ 2 లక్షల రూపాయల చొప్పున ఇస్తామని నిర్ణయం తీసుకుందని ఇది హర్షణీయం అన్నారు. ఏకంగా జరిగిన విషయంలో టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు క్షమపన చెప్పాడం అంటే అయిన గొప్ప మనస్సుకు నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా నిమిషాలు మౌనం పాటించి మృతులకు నివాళులర్పించారు.గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థించడం జరిగింది.సీఎం చంద్రబాబు నాయుడు, చైర్మన్ నాయుడు ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో తిరుపతి దేవస్థానం అభివృద్ధికి, ఔన్నత్యాన్ని పెంపొందించటానికి కృషి చేస్తున్నారని శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ ,మల్లికార్జున్, సాయి, శివ,ప్రాణీత్, సాయికుమార్, అభినవ్ ,సాయి కుమార్,కొటేష్ , శ్రీకాంత్ ,అనిల్ పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం సమర్పణ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న ఉద్యోగులు 17, 514 మంది ఉన్నారని వెంటనే ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని అలాగే 78 క్యాడర్లకు క్యాడర్ ఫిక్స్ చేసి బేసిక్ వేతనాలు అమలు చేయాలని వినతిపత్రం అందించారు. జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేష్ ఖాన్న ఆధ్వర్యంలో లో వినతి పత్రాన్ని డా, రవీంద్ర నాయక్ డైరెక్టరేట్ ఆఫ్ హెల్త్ (డి.హెచ్.) కి సమర్పించారు. ఉద్యోగులందరికీ హెల్త్ కార్డ్స్ ,హెల్త్ ఇన్సూరెన్స్, ఈఎస్ఐ సౌకర్యం, 180 రోజుల వేతనంతో కూడిన మహిళా ఉద్యోగులకు సెలవులు మంజూరు చేయాలని, ఏడు నెలల పి.ఆర్.సీ. ఏరియర్స్ వెంటనే చెల్లించాలని, ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరికీ సంవత్సరానికి 35 క్యాజువల్ న్యూస్ మంజూరు చేయాలని, ఉద్యోగులందరికీ 30% వెయిటేజ్ వర్తింపజేయాలని, తదితర సమస్యలపై విన్నవించారన్నారు.ఈ కార్యక్రమంలో నూకల అంజి, వైకుంఠం,ఎం. శ్రీనివాస్ బాబు తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

నూతన సంవత్సరమైన 2025 విద్యా రంగంపైన మరో దాడితో ప్రారంభమైంది. మోడీ ప్రభుత్వం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) ద్వారా కొత్త నిబంధనల ముసాయిదా విడుదల చేసింది ('యూనివర్సిటీలు, కాలేజీలలో టీచర్లు, అకడమిక్ సిబ్బంది నియామకం ప్రమోషన్ ఉన్నత విద్యలో ప్రమాణాల పరిరక్షణకు కనీస అర్హతలు' పేరిట). దేశంలోని ఉన్నత విద్యా సంస్థలపై అదుపు పెంచుకోవడం కోసం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మరో ప్రయత్నమిది.యుజిసి చెప్పే ప్రకారం దేశంలో 56 కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, 481 రాష్ట్రాల యూనివర్సిటీలు వున్నాయి. ఈ నిబంధనల ద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల యూనివర్సిటీలకు కూడా నియామకాలు చేసేందుకు, వాటి నిర్వహణ ఎలా వుండాలో చెప్పేందుకు హక్కులను కబళించేస్తున్నది. రాజ్యాంగంలో ఒక ముఖ్యమైన సమాఖ్య సూత్రంపై ఇది ప్రత్యక్షంగా దాడి చేయడమే.

# రాష్ట్రాల యూనివర్సిటీలు

# కేంద్రం గుప్పిట్లోకి!



### కేంద్రం చెప్పిన వి.సి లు

దేశంలోని అన్ని యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్ల నియామకం ఎలా జరగాలో ఈ ముసాయిదా నిబంధనలు నిర్దేశిస్తున్నాయి. వి.సి ల పరిశీలన, ఎంపిక కమిటీల ఏర్పాటు నిబంధనలను మార్చడం కోసం ఇవి ఉద్దేశించబడ్డాయి. ప్రస్తుతం ఈ కమిటీలలో ముగ్గురు సభ్యులు– యుజిసి ప్రతినిధి, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనగా ఛాన్సలర్ ప్రతిపాదించిన సభ్యులు, యూనివర్సిటీ సిండికేట్–సెనేట్/ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ప్రతినిధి వుంటున్నారు.కొత్త ముసాయిదా చెబుతున్న మార్పులు కేంద్ర ప్రభుత్వానికి మొగ్గు చూపేవిగానూ రాష్ట్ర ప్రభుత్వానికి ఏ పాత్ర లేకుండా చేసేవిగానూ వున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ హక్కును లాగేసుకుని ఛాన్సలర్‌కు అంటే కేంద్ర ప్రభుత్వ ప్రతినిధికి ఇస్తున్నాయి. ఇది నియామకాలను కేంద్రం చేతుల్లో పెట్టడమే గాక బిజెపి, ఆరెస్సెస్, విహెచ్‌పి లకు అనుకూలమైన వ్యక్తులను యూనివర్సిటీల విసి లుగా రుద్దేందుకు ఉద్దేశించాయి. కేరళలో గవర్నర్ పరిశీలన, ఎంపిక కమిటీ సిఫార్సులను తోసిరాజని ఆరెస్సెస్ అనుకూలమైన వ్యక్తిని వైస్ ఛాన్సలర్‌గా నియమించడం ఇప్పటికే మనం చూశాం.బిజెపి ప్రభుత్వం ఏకపక్షంగా తెచ్చిన జాతీయ విద్యావిధానం (ఎన్ఇపి) భారతీయ విద్యావ్యవస్థ కేంద్రీకృతం, వ్యాపారాత్మకం చేయడానికి బాట వేసింది. విద్యా వ్యవస్థలో ప్రాథమిక భాగస్వాములైన అధ్యాపకులు, విద్యార్థులు సరైన రీతిలోనే దాన్ని వ్యతిరేకించారు. ఎన్ఇపి విధాన నిర్దేశాన్ని ముందుకు తీసుకుపోవడానికి ఈ కొత్త నిబంధనల ముసాయిదా ముందుకు వచ్చింది.

### ఉన్నత విద్యపై ఉచ్చు

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అది యూనివర్సిటీలు ఉన్నత విద్యా సంస్థలపై ఉమ్మడి ఎజెండా అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నది. రాష్ట్రాల చేతుల్లోని ముఖ్యమైన స్థానాలన్నిటినీ వశపర్చుకోవడంలో భాగంగా సరైన అర్హతలు లేకున్నా హిందూత్వ భావజాలంగల వ్యక్తులను నియమించడం ప్రారంభించింది. తాను అధికారంలో లేని రాష్ట్రాలలో ఇందుకోసం గవర్నర్లను ఉపయోగిస్తున్నది. తమిళనాడు, పంజాబ్, పశ్చిమ బెంగాల్ లతో పాటు కేరళ ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం కూడా ఈ విధంగా గవర్నర్లు తమ పరిధిలోని యూనివర్సిటీల నిర్వహణలో నియంత్రణలో జోక్యం చేసుకోవడాన్ని ప్రతిఘటించింది. రాజ్యాంగం విద్యను ఉమ్మడి జాబితాలో పెట్టగా ఈ ముసాయిదా నిబంధనలు రాష్ట్రాల హక్కులను కాలరాసేవిగా వున్నాయి. గవర్నర్లు సాగిస్తున్న ఈ రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు చట్టబద్ధమైన విలువ కల్పించేందుకే ఈ ముసాయిదా నిబంధనలు వచ్చాయి.పాక్షిక ప్రయోజనాల సాధన కోసం గవర్నర్ల స్థానాన్ని పచ్చిగా ఉపయోగించుకోవడం జరుగుతున్నది. ప్రతిపక్షాలు పాలన చేస్తున్న చోట్ల ఆ ప్రభుత్వాల పాలన సజావుగా సాగకుండా వీరు ప్రతిబంధకాలవుతున్నారు. ఎందుకంటే వారు చాలావరకూ కేంద్రంలోని పాలక పార్టీ ఏజంట్లే. ఇలాంటి పరిస్థితుల్లో గవర్నర్లకు యూనివర్సిటీ ఛాన్సలర్ల వంటి రాజ్యాంగ పదవులు అప్పగించినపుడు వారు ఆ పాలక పార్టీ ఎజెండాను అమలు చేయడానికే ఉపయోగిస్తారు.

### గత కమిషన్ల సిఫార్సులేంటి?

కేంద్ర రాష్ట్ర సంబంధాల సమీక్ష కోసం నియమించబడిన రెండు కమిషన్లు ఛాన్సలర్లుగా గవర్నర్ల పాత్రపై వ్యాఖ్యానించడం గమనించదగింది. గవర్నర్ ముఖ్యమంత్రి లేదా సంబంధిత మంత్రులతో సంప్రదింపులు జరపాలని చెప్పడం స్పష్టంగానే ప్రయోజనకరమని 1988లో నివేదిక సమర్పించిన సర్కారియా కమిషన్ పేర్కొంది. ప్రత్యేకించి ఛాన్సలర్లుగా వారి పాత్రను ప్రస్తావిస్తూ 'అలాంటి ముఖ్యమైన విషయాలలో గవర్నర్ ఆ మంత్రిని సంప్రదించాలని సూచించడం మంచిదని' చెప్పింది. ఈ రెండు సిఫార్సులను కూడా అనుసరించింది లేదు.ఇలాంటిదే మరొకటైన పూంఛీ కమిషన్ సర్కారియా కమిషన్ నివేదిక తర్వాత ఇరవై ఏళ్లకు తన నివేదికనిచ్చింది. అది తన సిఫార్సులలో సర్కారియా కన్నా మరో అడుగు ముందుకు వేసి ఇలా పేర్కొంది. "గవర్నర్లను యూనివర్సిటీ ఛాన్సలర్లగా చేసి తద్వారా వారికి అధికారాలు కట్టబెట్టడం గతంలో కొంత ప్రాధాన్యత కలిగివుండింది గానీ మారిన కాలమాన పరిస్థితులను బట్టి అవి ఇప్పుడు వర్తించేవిగా లేవు. యూనివర్సిటీ విద్య నియంత్రణపై మంత్రి వర్గానికి సహజంగానే ఆసక్తి వుంటుంది. కనుక విధులు అధికారాలలో ఘర్షణకు దారితీసే ఈ విధానాన్ని కొనసాగించవలసిన అవసరమేమీ లేదు. ఏ చట్టం కిందనైనా గవర్నర్‌కు యథాలాపంగా విధులు అప్పగించకూడదని కమిషన్ భావిస్తున్నది. తన పాత్ర రాజ్యాంగ నిబంధనలకే పరిమితం కావాలి" అని పేర్కొంది.సహజంగానే ఇలాంటి సిఫార్సులు బిజెపి ప్రభుత్వానికి మింగుడుపడేవి కావు. బిజెపి సైద్ధాంతికంగా కూడా సమాఖ్య భావనకు వ్యతిరేకంగా కేంద్రీకరణ కోరుకుంటుంది. అందువల్లనే అది కేంద్ర రాష్ట్ర సంబంధాలపై కమిషన్లు చేసిన సిఫార్సుల అమలు కోసం గవర్నర్ల అధికారాలు తగ్గించడం పట్ల ఆసక్తి చూపించదు. ఈ ముసాయిదాలో అత్యంత కర్కోటకమైన భాగం ఏమంటే ఈ నిబంధనలు అమలు చేయని రాష్ట్రాలు లేదా మరే ఇతర వ్యవస్థలపై శిక్షా చర్యలు నిర్దేశించడం. అలాంటి సంస్థలను యుజిసి పథకాల్లో పాలు పంచుకోకుండా బహిష్కరించాని ఈ ముసాయిదా చెబుతున్నది. యుజిసి చట్టం కింద నిర్వహించే ఉన్నత విద్యా సంస్థల జాబితా నుంచి అలాంటి వాటిని తొలగించాలంటున్నది. క్లుప్తంగా చెప్పాలంటే తన ఆదేశాలకు లోబడి వుండాలని యూనివర్సిటీలను యుజిసి నిర్దేశిస్తున్న నిర్బంధ చర్యే ఇది.

# శిథిలావస్థలో మూసివేత

# దిశగా సాంఘిక సంక్షేమ హాస్టళ్లు

### ప్రభుత్వ ఆస్తులను మరమ్మత్తు చేసి వెలుగులోకి తెస్తే అద్దె భవనాల అవసరం ఉండదు

### ముఖ్యమంత్రి వర్యా శాఖ మీదే చర్యలు చేపట్టండి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

సాంఘిక సంక్షేమంలో భాగంగా తెలంగాణలో విద్య అభివృద్ధికి వారి జీవన నైపుణ్యాల మెరుగుదలకు షెడ్యూల్ కులాల అన్ని రంగాల అభివృద్ధి కోసం ప్రధానంగా వారు ఎదుర్కొంటున్నట్టు విద్య ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్నటువంటి ప్రధాన శాఖ విద్య వ్యాప్తి కోసం కృషి చేస్తున్న సాంఘిక సంక్షేమ హాస్టల్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధీనంలోనే ఉన్నాయి. ఇందులో భాగంగా 2003వ సంవత్సరంలో అప్పటి తూర్పు శాసనసభ్యుడు బస్వరాజు సారయ్య అప్పటి ప్రభుత్వం ద్వారా దేశయిపేటలో భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుండి పేద విద్యార్థులు

సాంఘిక సంక్షేమ శాఖ ఏర్పాటుచేసిన వరంగల్ వసతిగృహం( బి )హాస్టల్ నిర్మించి స్థానికంగా ఉన్నటువంటి పాఠశాలలైన దేశాయిపేట ప్రభుత్వ పాఠశాల నెహ్రూ మెమోరియల్ పాఠశాల అలాగే స్థానికంగా ఉండేటువంటి పాఠశాలలో చుట్టుపక్కల ఉన్నటువంటి ములుగు ఏటూరునాగారం మంగపేట పరకాల ఆరేపల్లి దేశాయిపేట కాశిబుగ్గ హనుమకొండ వర్ధన్నపేట నర్సంపేట జనగామ తదితర ప్రాంతాల నుంచి విద్యార్థులు పదవ తరగతి వరకు విద్యను అభ్యసించేందుకు ఇక్కడ దరఖాస్తులు తీసుకొని 15 ఏళ్ల పాటు చక్కటి విద్యను అందించారు. తదనంతర పరిస్థితుల్లో విద్యార్థులు సక్రమంగా పాఠశాలలకు రాకపోవడం విద్యార్థులను హాస్టల్ కు తెప్పించుకునేందుకు ప్రభుత్వాలు కూడా కృషి చేయకపోవడం హాస్టల్ నిర్వహణ సక్రమంగా లేక విద్యార్థులు రాకపోవడం వలన అలాగే హాస్టల్ నిర్మించే క్రమంలో నాసిరకం నిర్మాణం చేయడం వలన హాస్టల్ పూర్తిగా దెబ్బతిని కొంతకాలం క్రితం పాఠశాల విద్యార్థులందరూ హాస్టల్ కు రావడం మానేయగా డిగ్రీ చదివే విద్యార్థులకు దీనిని సమకూర్చినట్లు సమాచారం ఉంది కానీ 2021 ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నప్పుడు హాస్టల్ భవనం కూలుతుండడంతో ప్రమాదాలు జరుగుతాయని గ్రహించి అప్పుడు ఉన్నటువంటి విద్యార్థులను తాత్కాలికంగా దగ్గరే ఉన్న సికేఎం కళాశాలలో




తాత్కాలిక ఏర్పాటు చేసి విద్యా సంవత్సరం పూర్తయిన తర్వాత వారిని వేరే చోటకి మార్చినారు 22 నుంచి ఇప్పటివరకు హాస్టల్ పూర్తి శిథిలావస్థకు చేరుకొని కూలడానికి సిద్ధంగా ఉన్నది దానిని సరిచేసి మరమ్మత్తులు చేసే ప్రయత్నాలు సాంఘిక సంక్షేమ శాఖ చేపట్టలేదు ప్రభుత్వాలు మారి వేరే కొత్త ప్రభుత్వం వచ్చి దీనిని ఏమాత్రం పట్టించుకోలేదు

### పూర్తి గా శిథిలంగా మారిన బావనం

గత రెండు మూడు సంవత్సరాల నుంచి పూర్తి శిథిలావస్థకు చేరుకొని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది అనేకమార్లు ప్రభుత్వం దృష్టికి సాంఘిక సంక్షేమ శాఖ దృష్టికి తీసుకువెళ్లి అట్టడుగు వర్గాల విద్యార్థుల కోసం ప్రభుత్వం సంబంధించినటువంటి భవన సముదాయం ఉన్నప్పటికీ వేరే పేర్లు పెట్టి అద్దె భవనాల్లో హాస్టల్లో నిర్వహిస్తున్న ఈ ప్రభుత్వాలు సొంత భవనాలను మరమ్మత్తు చేసుకోక పేద విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి విద్యాశాఖ అధికారులు ఈ విషయం పట్ల శ్రద్ధ వహించి ప్రభుత్వ ఆస్తులను కాపాడుకొని మళ్ళీ విద్య అభివృద్ధి కోసం అట్టడుగు వర్గాలు దళిత పేద వర్గాల విద్య అభివృద్ధికి శిథిలావస్థలో ఉన్న సాంఘిక సంక్షేమాన్ని గాడిలో పెట్టాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారు. ఇప్పడికి ఈ హాస్టల్ పేరుమీద ఉద్యోగులు పని చేస్తున్నట్లు సమాచారం వారి సేవలు ఇక్కడ అందుతున్నాయి అనేది పెరుమండ్ల కి ఎరుక...

గొప్ప సంకల్పం ప్రారంభించిన నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల 1960 ప్రాంతంలో అప్పటి ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలైన రోటరీ ఇన్నర్ వీల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ లయన్స్ క్లబ్ వారు సంయుక్త ఆధ్వర్యంలో దేశాయిపేటలో ప్రభుత్వ స్థలంలో పేద విద్యార్థులు విద్యను అభ్యసించేందుకు ఆ రోజుల్లోనే కొంత ధనాన్ని సమకూర్చుకొని పాఠశాల భవనాలు నిర్మించి ప్రభుత్వం నుంచి సహాయకంగా ఎయిడెడ్ పాఠశాల ప్రారంభించడం జరిగింది. ఆ రోజుల్లో ఉన్నటువంటి అతి కొద్ది ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో నెహ్రూ మెమోరియల్ ఉన్నత పాఠశాల ఎంతో ఘనకీర్తి గలది.

ఉమ్మడి వరంగల్ అనేక ప్రాంతాలనుండి విద్యార్దులు

రెండు బస్సులు నగరంలోని ఉర్సు కరీమాబాద రంగశాయిపేట్ కిలా




వరంగల్ హనుమకొండ కాజీపేట ఫాతిమా నగర్ వంగపహాడ్ ఆరెపల్లి ఆత్మకూరు ములుగు రోడ్డు మీల్స్ కాలనీ లేబర్ కాలనీ క్రిస్టియన్ కాలనీ రంగశయిపేట వంటి ప్రాంతాల నుండి సుమారు 800 పైన విద్యార్థులను పాఠశాలకు తీసుకురావడమే కాకుండా సైకిళ్ళ పైన రిక్షాల పైన తీసుకొచ్చి విద్యార్థులను విద్యను అభ్యసించేందుకు వారి తల్లిదండ్రులు పాఠశాలకు క్రమశిక్షణగా తీసుకువచ్చి విద్యాబుద్ధులు చెప్పించేవారు ఆ రోజుల్లో నెహ్రూ మెమోరియల్ పాఠశాలలో సికేఎం కాలేజీలో విద్యను అభ్యసించడం అంటే చాలా గొప్ప విషయం


### గొప్ప వ్యక్తులను సమాజానికి అందించిన పాఠశాల

ఈ పాఠశాల ఎంతోమంది గొప్ప మేధావులను ఇంజనీర్లను డాక్టర్లను కలెక్టర్లను వివిధ రాజకీయ హోదాలో ఉన్న పెద్దలను తయారుచేసిన చరిత్ర కలిగిన పాఠశాల గత 15 సంవత్సరాల నుంచి పూర్తిగా శిథిలావస్థకు చేరింది కనీసం పాఠశాలను అభివృద్ధి చేసేందుకు గాని యాజమాన్యం గానే కృషి చేయడం లేదు 15ల క్రితం పూర్వ విద్యార్థులు పాఠశాలను అభివృద్ధి పరచడం కోసమై వారి వారి సొంత డబ్బులు వెచ్చించి పాఠశాలలో బాత్రూంలో మంచినీటి సౌకర్యాలు గోడలకు సున్నం వేయించడం వల్లలు పూర్తి మరమ్మతులు చేయించి విద్యార్థులను సైతం మొబిలైజ్ చేసి పాఠశాలకు తీసుకురావడం జరిగింది కానీ పాఠశాల యాజమాన్యం నిర్వహిస్తున్నటువంటివారుగాని ఏ డేట్ పాఠశాల ఉన్న కారణంగా ప్రభుత్వం తరఫున గాని ఈ పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేయకపోవడం మూలాన విద్యార్థులు రాక టీచర్లను ఇవ్వక ఈ యొక్క పాఠశాల మూసివేత దిశకు వచ్చింది ప్రస్తుతం ఈ పాఠశాలలో ఒక హెడ్మాస్టర్ మాత్రమే కొనసాగుతూ తాను కూడా జనవరిలో రిటైర్ కాబోతున్న తరుణంలో పాఠశాల పూర్తిగా తన సేవలను బందు చేస్తున్నట్లు తెలుస్తోంది.

**ప్రభుత్వం ముఖ్యమంత్రి స్థానిక మంత్రి చొరవ చూపి ప్రభుత్వ ఆస్తులు రక్షించి విద్యాభివృద్ధికి తోడ్పడాలి**



ప్రభుత్వం దృష్టిసారించి ఇప్పటికైనా ఈ ప్రభుత్వ ఆస్తిని ప్రజల ఆస్తులను ఎయిడెడ్ గా ఉన్నటువంటి ఈ పాఠశాలను రక్షించి నగరంలో ఉన్నటువంటి పేదవారికి విద్యాబుద్ధులు చెప్పించేందుకు పాఠశాల మరమ్మతులు చేయించి ఉపాధ్యాయులను ఇచ్చేందుకు విద్యాశాఖ మంత్రిగా ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి చరోచూపాలని విద్యాశాఖ అధికారులు చొరవ చూపి ఈ పాఠశాల పూర్తిగా మూసి వేయకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు గత రెండు సంవత్సరాల క్రితం స్థానిక గవర్నమెంట్ హై స్కూల్ ప్రభుత్వానికి సంబంధించిన విద్యార్థులను ఇక్కడ పెట్టేందుకు కొన్ని ప్రయత్నాలు చేయగా నెహ్రూ మెమోరియల్ స్కూల్ నిర్వాహకులు దానికి అడ్డుపడ్డట్లు తెలుస్తోంది ప్రభుత్వం స్పందించి ప్రధాన కూడలిలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆస్తిని వృధా కాకుండా ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి పోకుండా కాపాడుకొని పేద విద్యార్థులకు విద్యాబుద్ధులు అందించేందుకు కృషి చేయాలని దీని కోసం విద్యాశాఖ స్థానిక శాసనసభ్యులైనా మంత్రి కొండా సురేఖ విద్యాశాఖ అధికారులు చొరవ చూపి పాఠశాల అభివృద్ధికి తద్వారా పేద విద్యార్థులకు చదువుకోసమై స్థానిక ప్రభుత్వ ఆస్తిని కాపాడేందుకు కృషి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# ఆట



# బిగ్ బాష్ లీగ్‌లో గ్లెన్ మ్యాక్స్‌వెల్ సరికొత్త రికార్డు

**అక్షిత ప్రతినిధి :**



బిగ్ బాష్ లీగ్ 28వ మ్యాచ్‌లో గ్లెన్ మ్యాక్స్‌వెల్ తుఫాన్ ఇన్నింగ్స్‌తో చెలరేగి హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. మెల్‌బోర్న్‌లోని ఎంసీజీ స్టేడియంలో సిడ్నీ సిక్సర్స్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో మెల్‌బోర్న్ స్టార్స్ తరపున ఆడిన మాక్స్‌వెల్ 32 బంతుల్లో 3 సిక్సర్లు, 5 ఫోర్లతో అజేయంగా 58 పరుగులు చేశాడు. ఈ 58 పరుగులతో గ్లెన్ మ్యాక్స్‌వెల్ బిగ్ బాష్ లీగ్‌లో 3000 పరుగులు పూర్తి చేశాడు. దీంతో బీబీఎల్‌లో ఈ ఘనత సాధించిన 5వ బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. దీనితో పాటు బిగ్ బాష్ లీగ్ చరిత్రలో అత్యంత వేగంగా 3000 పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా కూడా మ్యాక్స్‌వెల్ రికార్డు సృష్టించాడు. గతంలో ఈ రికార్డు క్రిస్ లిన్ పేరిట ఉండేది. 2011 నుంచి బిగ్ బాష్ లీగ్‌లో ఆడుతున్న క్రిస్ లిన్ 2,016 బంతుల్లో 3000 పరుగులు పూర్తి చేశాడు. దీంతో బీబీఎల్‌లో అత్యంత వేగంగా 3000 పరుగుల మార్క్‌ను దాటిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఇప్పుడు గ్లెన్ మాక్స్‌వెల్ కేవలం 1,955 బంతుల్లో 3000 పరుగులు పూర్తి చేసి సరికొత్త చరిత్ర సృష్టించాడు. బిగ్ బాష్ లీగ్ చరిత్రలో 2000 కంటే తక్కువ బంతుల్లో 3000 పరుగుల మార్కును దాటిన ఏకైక బ్యాట్స్‌మెన్ కూడా అతనే. బిగ్ బాష్ లీగ్‌లో ఇప్పటివరకు 110 ఇన్నింగ్స్‌లు ఆడిన గ్లెన్ మాక్స్‌వెల్ 2 సెంచరీలు, 19 అర్ధసెంచరీలతో మొత్తం 3047 పరుగులు చేశాడు. ప్రస్తుతం పరుగుల జాబితాలో 5వ స్థానంలో ఉన్న మ్యాక్స్‌వెల్, క్రిస్ లిన్ (3908)ను అధిగమించేందుకు 862 పరుగులు చేయాల్సి ఉంది.

# వైడ్ బాల్ నిబంధనల్లో మార్పులు?

**అక్షిత ప్రతినిధి :**

వైడ్ బాల్ నిబంధనల్లో మార్పులు చేయాలని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) భావిస్తుందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. బ్యాటర్లకు ప్రయోజకరంగా ఉన్న ఈ నిబంధనల్లో మార్పులు చేసి బౌలర్లకూ బెనిఫిట్ దక్కేలా చేయాలనుకుంటోందని సౌతాఫ్రికా దిగ్గజ బౌలర్, ఐసీసీ క్రికెట్ కమిటీ మెంబర్ షాన్ పొలాక్ తెలిపాడు. ప్రస్తుతం ఉన్న రూల్స్ కారణంగా బౌలర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అభిప్రాయపడ్డాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో బౌలర్ల లయను దెబ్బతీసేందుకు బ్యాటర్లు క్రీజులో కదులుతూ ఉంటారు. బంతి వేసే చివరి నిమిషంలో స్టాన్స్ మార్చుకోవడం.. ముందుకు రావడం.. పక్కకు జరగడం చేస్తూ వినూత్న షాట్స్ ఆడుతుంటారు. ఇలాంటి సమయాల్లో బౌలర్లు.. బంతిని స్టంప్స్‌కు దూరంగా వేస్తుంటారు. బంతి వైడ్ మార్క్ బయటగా వెళ్తే.. బ్యాటర్ మూవ్‌మెంట్‌ను పరిగణలోకి తీసుకోకుండా వైడ్ ఇస్తారు. అయితే ఈ విషయంలో మార్పులు తీసుకురావడంపై ఐసీసీ ఫోకస్ పెట్టిందని షాన్ పొలాక్ తెలిపాడు. 'ఐసీసీ క్రికెట్ కమిటీ మెంబర్‌గా వైడ్ బాల్ నిబంధనలను మార్చే అంశంపై వర్క్ చేస్తున్నా. బ్యాటర్లతో పాటు బౌలర్లకూ ప్రయోజనం కలిగేలా రూల్స్‌ను మారుస్తాం. ఇప్పుడున్న రూల్స్ చాలా కఠినంగా ఉన్నాయి. బౌలర్లకు నష్టం చేస్తున్నాయి. ఒకవేళ బ్యాటర్ చివరి నిమిషంలో క్రీజులో నుంచి బయటకు వెళ్తే బౌలర్ సరైన ప్రదేశంలో బంతిని వేయలేడు. రన్నప్ చేసే సమయంలోనే ఎక్కడ బంతిని వేయాలని నిర్ణయించుకుంటాడు. ఒకవేళ బ్యాటర్ కదిలినప్పుడు బంతి దూరంగా వెళ్తే.. అప్పుడు ఆ బ్యాటర్ ఎక్కడైతే ఉన్నాడో.. అక్కడి నుంచే బంతి దూరాన్ని పరిశీలనలోకి తీసుకోవాలి. అప్పుడే వైడ్‌పై ఓ నిర్ణయానికి రావాలి. మేం చేయాలనుకుంటున్న మార్పు ఇదే. ఇది ప్రస్తుతం చర్చల దశలో ఉంది. బౌలర్లకు మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందని ఇలా ఆలోచన చేశాం.'అని షాన్ పొలాక్ చెప్పుకొచ్చాడు.

# టీమిండియా జట్టు ప్రకటనలో బీసీసీఐ ఆలస్యం

**అక్షిత ప్రతినిధి :**

ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19 నుంచి పాకిస్థాన్ వేదికగా ప్రారంభం కానుంది. ఈ టోర్నీకి జట్టును ప్రకటించేందుకు ఐసీసీ జనవరి 12ను గడువుగా నిర్ణయించింది. అయితే బీసీసీఐ ఆలస్యం చేయవచ్చు. మీడియా నివేదికల ప్రకారం, ఐసిసి సూచనలను అనుసరించి టీమ్ ఇండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ జట్టును సకాలంలో ప్రకటిస్తారని భావించారు. అయితే, తాజా సమాచారం ప్రకారం బీసీసీఐ దీనికి కొంత సమయం డిమాండ్ చేయనుంది. అయితే ఇంగ్లండ్‌తో జరిగే 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు భారత జట్టును రెండు మూడు రోజుల్లో ప్రకటించే అవకాశం ఉంది. ఐసీసీ సాధారణంగా అన్ని జట్లను తన టోర్నమెంట్‌లకు 4 వారాల ముందు తమ తాత్కాలిక జట్టును ప్రకటించమని అడుగుతుంది. అప్పుడు మార్పులకు కూడా సమయం ఇస్తుంది. కానీ, పాకిస్థాన్, దుబాయ్‌లో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం, అతను మొత్తం 8 జట్ల నుంచి తన జట్టును 5 వారాల ముందుగానే డిమాండ్ చేశాడు. జనవరి 12న అన్ని జట్లు తమ జాబితాను సమర్పించాల్సిందిగా కోరింది. క్రిక్‌బజ్ నివేదికను విశ్వసిస్తే, బీసీసీఐ ఒక వారం ఆలస్యం కావొచ్చు. భారత జట్టును వెల్లడించేందుకు తనకు కొంత సమయం ఇవ్వాలని ఆమె ఐసీసీని అభ్యర్థించనుంది. జనవరి 18-19 నాటికి ఛాంపియన్స్ ట్రోఫీకి టీమ్ ఇండియాను ప్రకటించవచ్చని భావిస్తున్నారు. ఇంగ్లండ్ మినహా మరే జట్టు తమ జట్టును ఇంకా ప్రకటించలేదు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత జట్టు జనవరి 22 నుంచి స్వదేశంలో ఇంగ్లండ్‌తో 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుంది. ఫిబ్రవరి 6 నుంచి 3 వన్డేల సిరీస్ జరగనుంది. ఈ రెండు సిరీస్‌లకు టీమిండియా ఇంకా ప్రకటించలేదు. నివేదిక ప్రకారం, రెండు మూడు రోజుల్లో టీ20 సిరీస్ కోసం జట్టు జాబితాను విడుదల చేస్తారు. బంగ్లాదేశ్‌పై ఫీల్డింగ్ చేసిన ఆటగాళ్లు ఈ సిరీస్‌లో ఆడాలని భావిస్తున్నారు. వన్డే సిరీస్‌కు సంబంధించిన ప్రకటనలో కాస్త జాప్యం జరిగే అవకాశం ఉంది. టి20 సిరీస్‌లో అర్ష్‌దీప్ సింగ్ పేస్ అటాక్‌కు నాయకత్వం వహిస్తుండగా, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్‌లకు విశ్రాంతి ఇచ్చారు. ఇందులో సీనియర్ బౌలర్ మహ్మద్ షమీ కూడా ఆడతాడనే ఆశ లేదు. అయితే, అతను సుమారు 1.5 సంవత్సరాల తర్వాత వన్డే సిరీస్ నుంచి అంతర్జాతీయ క్రికెట్‌కు తిరిగి రావచ్చు. ఛాంపియన్స్ ట్రోఫీకి అతని ఎంపిక దాదాపు ఖాయంగా పరిగణిస్తున్నారు. షమీ ఇటీవల బెంగాల్ తరపున దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో కూడా పాల్గొన్నాడు. నివేదిక ప్రకారం, షమీకి బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ క్లియరెన్స్ లభించింది. వీరితో పాటు వాషింగ్టన్ సుందర్, యశస్వి జైస్వాల్ వన్డే సిరీస్‌లో కనిపించగా, నితీష్ కుమార్ రెడ్డి టీ20లో మాత్రమే కనిపించనున్నారు.

# ఒకే ఐటీఆర్.. ఓ గేమ్ ఛేంజర్..

## దంపతులకు సంయుక్త ఐటీ రిటర్న్

## కొత్త పన్ను విధానంలో కల్పించాలి

## కేంద్రానికి ఐసీఏఐ బడ్జెట్ సూచన

## మరికొన్ని కీలక ప్రతిపాదనలూ సిఫారసు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

మరో మూడు వారాల్లో కేంద్ర బడ్జెట్ రానున్నది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కొత్త పద్దును ప్రవేశపెట్టనున్నారు. ఈ క్రమంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) తమ ప్రీ-బడ్జెట్ మెమరాండంలో కేంద్ర ప్రభుత్వానికి ఓ సూచన చేసింది. నూతన పన్ను విధానంలో భార్యాభర్తలకు ఒకే ఆదాయ పన్ను రిటర్న్ (ఐటీఆర్)ను కలిసి దాఖలు చేసే అవకాశం కల్పించాలన్నదే ఆ సూచన. ఈ జాయింట్ ట్యాక్సేషన్ స్కీం కుటుంబాలకు లాభిస్తుందని, అంతేగాక పన్ను ఎగవేతలకూ చెక్ పెట్టినట్టవుతుందని పేర్కొన్నది. 'కొత్త పన్ను విధానంలో పైండ్లైన ట్యాక్స్ పేయర్ జంటలకు తమ భాగస్వామితో కలిసి సంయుక్త ఐటీఆర్ దాఖలును ఎంచుకొనే వీలు కల్పించాలి. అలాగే వేర్వేరుగా ఐటీఆర్‌లను దాఖలు చేసే అవకాశం కూడా ఇవ్వాలి' అని ఐసీఏఐ సూచించింది. ఏది ఎంచుకుంటారో ట్యాక్స్ పేయర్స్‌కే వదిలేయాలన్నది.

### ఇప్పటిదాకా..

ఐటీఆర్ దాఖలు చేసే పన్ను చెల్లింపుదారులకు ప్రస్తుతం పాత, కొత్త పన్ను విధానాలను ఎంచుకొనే వెసులుబాటు ఉన్నది. కొత్త పన్ను విధానంలో వార్షిక ఆదాయం రూ.3 లక్షలదాకా ఉంటే ఎటువంటి పన్నులూ చెల్లించనక్కర్లేదన్న విషయం తెలిసిందే. అయితే ఈ జాయింట్ ఐటీఆర్ ట్యాక్స్ పేయర్స్‌కు దాన్ని రెట్టింపు చేయాలని, పన్ను మినహాయింపును రూ.6 లక్షలకు పెంచాలని ఐసీఏఐ సూచించింది. ఇక పాత పన్ను విధానంలో వార్షిక ఆదాయం రూ.2.5 లక్షలదాకా పన్ను మినహాయింపున్నది. ఈ క్రమంలోనే జాయింట్ ఐటీఆర్ ప్రతిపాదనను ఐసీఏఐ తీసుకురాగా, జీవన వ్యయాలు పెరిగినందున పన్ను మినహాయింపును కూడా పెంచాల్సిన అవసరం ఉందని గుర్తుచేస్తున్నది. దీంతో ఇప్పుడిది సోషల్ మీడియాలో ట్రెండింగ్ ఉన్నది.

### ఇదీ సంగతి..

నిజానికి దంపతులకు జాయింట్ ట్యాక్సేషన్ అనేది కొత్తదేమీ కాదు. ఆయా అభివృద్ధి చెందిన దేశాల్లో అమలవుతున్నదే. అమెరికా, బ్రిటన్‌లలో భార్యాభర్తలు సంయుక్తంగా ఆదాయ పన్ను రిటర్నును దాఖలు చేసే వీలున్నది. దీనివల్ల విడివిడిగా ఐటీఆర్‌లను దాఖలు చేస్తున్నవారితో పోల్చితే పన్ను మినహాయింపు, పన్ను శ్లాబులు పెరుగుతుండటంతో చాలామంది జాయింట్ ఐటీఆర్‌లనే ఎంచుకొని పన్ను భారాన్ని తగ్గించుకుంటున్నారు. ఈ క్రమంలో భారత్‌లోనూ దంపతులకు జాయింట్ ఐటీఆర్ దాఖలుకు అవకాశమిస్తే కుటుంబాలపై పన్ను భారం తగ్గి, ఆర్థికంగా కొంత ఊరట లభిస్తుందని, గృహస్తులకు మేలు జరిగితే దేశ ఆర్థిక వ్యవస్థకూ జరుగుతుందని ఐసీఏఐ అభిప్రాయపడుతున్నది.

### పన్ను రేట్లు తగ్గాలి: అసోచామ్

రాబోయే బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయ పన్ను రేట్లను తగ్గించడంపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తప్పక దృష్టి సారించాలని అసోచామ్ తమ ముందస్తు బడ్జెట్ నివేదికలో అభిప్రాయపడింది. కార్పొరేట్ పన్ను రేట్లు ఇతర దేశాలతో పోల్చితే పోటీగానే ఉన్నాయన్న ఈ వ్యాపార, పారిశ్రామిక సంఘం.. వ్యక్తిగత ఆదాయ పన్ను రేట్లు మాత్రం తగ్గాల్సిన అవసరం ఉందని గట్టిగా పేర్కొనడం గమనార్హం. గరిష్ఠంగా హాంకాంగ్‌లో 15 శాతం, శ్రీలంకలో 18 శాతం, సింగపూర్‌లో 22 శాతం, బంగ్లాదేశ్‌లో 25 శాతంగా ఉన్నాయని గుర్తుచేసింది.




www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# బిజినెస్..

## 12 లక్షల కోట్లు మటాష్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

స్టాక్ మార్కెట్ల వరుస నష్టాలతో మదుపరులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వరుసగా మూడు రోజులుగా భారీ నష్టాల్లో ట్రేడవుతుండటంతో మదుపరులు లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. విదేశీ సంస్థాగత పెట్టుబడులు తరలిపోతుండటం, త్రైమాసికపు ఆర్థిక ఫలితాలు నిస్తేజంగా ఉండటంతో గత మూడు రోజుల్లో రూ.12 లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. గత మూడు రోజుల్లో సెన్సెక్స్ 820.2 పాయింట్లు లేదా 1.04 శాతం నష్టపోయింది. దీంతో బీఎస్ఈలో లిట్కస్టైన కంపెనీల మార్కెట్ విలువ రూ.12,07,314.99 కోట్లు కరిగిపోయి రూ.4,29,67,835.05 కోట్లు(5 ట్రిలియన్ డాలర్లు)కు తగ్గింది. క్రూడాయిల్ ధరలు పెరుగుతుండటం, డాలర్‌కు అనూహ్యంగా డిమాండ్ నెలకొనడం కూడా మార్కెట్ల పతనానికి కారణం. మరోవైపు, వారాంతం ట్రేడింగ్‌లో 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 241.30 పాయింట్లు నష్టపోయి 77,378.91 వద్ద ముగియగా, మరో సూచీ నిఫ్టీ 95 పాయింట్లు కోల్పోయి 23,431.50 వద్ద నిలిచింది. మార్కెట్లో ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఎన్‌టీపీసీ, అల్ట్రాటెక్ సిమెంట్, ఎస్బీఐ, సన్‌ఫార్మా, యాక్సిస్ బ్యాంక్, టాటా స్టీల్, పవర్‌గ్రిడ్‌లు అత్యధికంగా నష్టపోయాయి. మరోవైపు, టీసీఎస్ షేరు 6 శాతం పెరిగి టాప్‌గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు లాభాల్లో ముగిశాయి. రంగాలవారీగా చూస్తే పవర్ అత్యధికంగా 3.07 శాతం నష్టపోగా, యుటిలిటీ 2.86 శాతం, రియల్టీ 2.64 శాతం, ఇండస్ట్రియల్స్ 2.08 శాతం, కమోడిటీస్ 2.05 శాతం, కన్జ్యూమర్ డ్యూరబుల్ 1.98 శాతం నష్టపోయాయి. కానీ, ఐటీ 3.17 శాతం, టెక్నాలజీ 2.24 శాతం చొప్పున లాభపడ్డాయి.



# శ్రీ కోదండ రామాలయంలో కుడారై ఉత్సవం

నడిగూడెం, అక్షిత న్యూస్ :



ధనుర్మాసాన్ని పురస్కరించుకొని శనివారం నడిగూడెంలోని శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో కుడారే ఉత్సవం నిర్వహించారు గోదాదేవికి పాయసం నైవేద్యం సమర్పించి మహిళా భక్తులు అమ్మవారికి పసుపు కుంకుమలతో సారే పోశారు ఆలయ పూజారి శేష భట్టార్ వరధాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు బి వెంకటరత్నం వందనపు సూర్యప్రకాశరావు మహేష్ మోహన్ సత్యనారాయణ రత్నం మహిళా భక్తులు పాల్గొన్నారు. సోమవారం కోదండ రామాలయంలో గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# వాగ్దేవిలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు





హుజుర్ నగర్, అక్షిత ప్రతినిధి :

హుజూర్ నగర్ పట్టణంలోని వాగ్దేవి పాఠశాల లో సంక్రాంతి వేడుకలను ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో వచ్చి పతంగులను ఎగరవేయడం, భోగిమంటలు, పొంగళ్ళు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని ఆనందోత్సవాల నడుమ జరుపుకున్నారు. కార్యక్రమాల్లో కరస్పాండెంట్ జాల జ్యోతి బాబు, ప్రిన్సిపాల్ నిడిగొండ గంగాధర్, ఉపాధ్యాయులు నాగ లక్మి, మౌనిక, స్వతంత్ర,కళ్యాణి, ఉపేంద్ర, సునీత, గృహలక్ష్మి,రుక్షణ,పుష్ప,నసీమ,మనోజ్ఞ,తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట ఆశీర్వద సువార్త స్వస్థత సభలు రద్దు..బిషప్ దుర్గం ప్రభాకర్

సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :



శనివారంసూర్యాపేట,బేతెస్థ మినిస్ట్రీస్ మరియు జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ను తన నివాసంలో సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. ఇంజమూరి గాబ్రియేల్, గౌరవ సలహాదారులు, చార్లెట్ హోం వ్యవస్థాపకులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు ల ఆధ్వర్యంలో పలువురు పాస్టర్స్ జిల్లా వ్యాప్తంగా వచ్చి బిషప్ దుర్గం ప్రభాకర్ ను పరామర్శించి ప్రార్ధించడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు మాట్లాడుతూ ఈ నేల జనవరి తేది 12,13,14 ఆది, సోమ, మంగళవారం లలో మూడు రోజులు సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హ్యారీ గోమ్స్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో జరిగే ఆశీర్వద, సువార్త, స్వస్థత సభలకు పోలీస్ వారు సంక్రాతి పండుగ ను చూపుతూ ఒక్కరోజు మాత్రమే పర్మిషన్ ఇవ్వడం చాలా బాధాకరం అనీ అన్నారు,ఇలాంటి సంఘటనలు గత 40-50 సంవత్సరాలలో ఎప్పుడు జరుగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నాకు ఫోన్ చేసి ధైర్యం చెప్పిన బిషప్స్, పాస్టర్స్,మరియు క్రైస్తవులందరు ప్రత్యక్షముగా, పరోక్షంగా ఫోన్ ద్వారా ధైర్యం చెప్పిన అందరికి కృతజ్ఞతలు తెలుపుతూ,దేవుని చిత్తం అయితే మళ్ళీ గొప్పగా దేవున్ని మహిమ పరచటానికి మీటింగ్స్ ఏర్పాటు చేసుకుందాం అనీ ప్రార్ధన చేయవలసినదిగా రిక్వెస్ట్ చేశారు. ఈ కార్యక్రమం లో చివ్వేంల మండల అధ్యక్షులు రెవ గుగులోతు బాలాజీ నాయక్, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ ఏర్పుల క్రిస్టోఫర్, పెన్ పహాడ్ అధ్యక్షులు రెవ. డా. డి. జాన్ ప్రకాష్, పాస్టర్ ఉటుకూరి రాజు,రెవ. డా. పంది మార్క్,పాస్టర్ ధరవాత్ నాగు శాంసంగ్ నాయక్,పాస్టర్ అపోలో, కేతేపల్లి మండలం అధ్యక్షులు రెవ. బల్లెం జీవ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# నేలకొండపల్లి బస్టాండ్ ను పట్టించుకోరా....?

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి కేంద్రంలో ఆర్టిసి బస్టాండ్ మండల ప్రజలకు ఉపయోగం లేకుండా పిచ్చి మొక్కలతో నిర్మానుష్యంగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని నేలకొండపల్లి మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు అన్నారు. గత ప్రభుత్వం లో అనేక పర్యాయాలు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దృష్టికి తీసుక పోయినా పలితం రాలేదన్నారు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ఏర్పాడి సంవత్సరం కావస్తున్న నేలకొండపల్లి బస్టాండ్ ను స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టి సారించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. పీఎస్ఆర్ సెంటర్లో సైతం ఖమ్మం మరియు కోదాడ వైపు బస్సు షెల్టర్లు ఏర్పాటు చేయాలని నేలకొండపల్లిలో సెంట్రల్ లైటింగ్ వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.



# ప్రణయ్ హత్య... మరో ముగ్గురు అరెస్ట్

## నఖిలీ ష్యూరిటీ పేపర్ల కేసు

## డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :



మిర్యాలగూడ పట్టణంలో సెన్సేషన్ పి.ప్రణయ్ మర్డర్ కేసులో నేరస్థుడైన ప్రదాన నిందితుడు, విచారణ ఖైదీ బీహార్ రాష్టంకు చెందిన సుభాష్ శర్మ బెయిల్ ఫైల్ విషయంలో నల్లగొండ ఎస్సి, ఎస్టీ కోర్టులో నఖిలీ ష్యూరిటీ పేపర్లు ఇచ్చిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్టు మిర్యాలగూడ డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు తెలిపారు. శనివారం రాత్రి స్థానిక పోలీసు సబ్ డివిజన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2018 సంవత్సరంలో మిర్యాలగూడలో జరిగిన సెన్సేషన్ ప్రణయ్ మర్డర్ కేసులోని ప్రధాన నిందితుడు బీహార్ రాష్ట్రమునకు చెందిన సుభాష్ శర్మ కేసు విషయంలో గత 8 సంవత్సరాలుగా న్యాయాధికారులతో సమన్వయం చేసుకొని కేసును కోర్టులో విచారణ చేస్తున్నామన్నారు. గతంలో రెండు సార్లు సదరు సుభాష్ శర్మకు బెయిల్ వస్తే, విచారణకు ఆటంకం కలుగుతుందని పోలీసు శాఖ నుండి బెయిల్ ఇవ్వకూడదని కోర్టువారిని కోరగా వారు అతని బెయిల్ క్యాన్సిల్ చేసి విచారణ నడిపిస్తున్నామన్నారు. ప్రస్తుతం కేసు తుది దశకు వచ్చిందని, 2024 నవంబర్ మాసంలో సదరు అండర్ ట్రయల్ ప్రిజనర్ సుభాష్ శర్మ తన బెయిల్ కోసం రాష్ట్ర హైకోర్టును సంప్రదించగా, కోర్టు వారు అతనికి బెయిల్ మంజూరు చేస్తూ, పై మర్డర్ కేసు విచారణ జరుగుచున్న కోర్టులో ష్యూరిటీలు పెట్టి బెయిల్ పొందామని ఉత్తర్వులు ఇవ్వగా,ఆ విషయాన్ని లాయర్ ద్వారా తెలుసుకున్న క్రింద తెలిపిన మొదటి నిందితుడు ష్యూరిటీ పత్రాలను తాను సమకూర్చుతానని చెప్పి మిగతా ఇద్దరు నేరస్తులతో కలసి సూర్యపేటలో ఖాళీ ఫారాలను కొని పాములపహాడ్ గ్రామ పంచాయతీ ఆఫీసు స్టాంపులను తయారు చేయించి వాటితో నఖిలి ష్యూరిటీ పేపర్లు తయారు చేసి నల్లగొండ కోర్టులో ప్రదాన నిందితుడు సుభాష్ శర్మ బెయిల్ కోసం ష్యూరిటీ ఇవ్వగా ఆ కేసును విచారణ చేస్తున్న నల్లగొండ జిల్లా ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కోర్టు ష్యూరిటీ కాగితాలను వెరిఫికేషన్ కొరకు పోలీసు వారికి పంపగా వాటిపై అనుమానం కలిగిన పోలీసు వారు ఉన్నత అధికారుల ఆదేశాలతో వేములపల్లి, మాడుగులపల్లి పోలీసుల ద్వారా విచారణ జరిపించగా పాములపహాడ్ గ్రామానికి ఆ గ్రామ కార్యదర్శి మున్నా సైదులు అవి నఖిలీ పత్రాలు అని అవి అతను జారీచేయలేదని చెప్పాడన్నారు. తదుపరి గ్రామ కార్యదర్శి మున్నా సైదులు వేములపల్లి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు ఇవ్వగా, వేములపల్లి స్టేషన్ నందు 240/2024 సెక్షన్ లో కింద 61 (2), 318 (4), 336 (3), 304 (2), 238 ఆఫ్ బిఎన్ఎస్-2023 లో కేసు నమోదు చేసుకొని విచారణలో భాగంగా వేములపల్లి ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన నిందితులను పట్టుకుని విచారణ చేయగా అందులో మొదటి నిండుతుడు నల్లగొండ జిల్లాలో సుమారు 21 దొంగతనాలు చేసి జైలుకు వెళ్ళివచ్చినాడు తెలిపారు. నిందితులు 2022 వ సంవత్సరంలో నారాయణపురం పోలీసు స్టేషన్లో ఒక మర్డర్ కేసు విషయంలో కూడా ష్యూరిటీ పెట్టగా చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో ఒక కేసు 686/2022 సెక్షన్ల క్రింద 417, 420, 468, 471 రీడ్ విత్ 34 ఐపిసి కింద నమోదు అయ్యి ప్రస్తుతం కోర్టు విచారణలో ఉన్నదన్నారు. నకిలీ సూరిటీ పత్రాలు తయారు చేసిన నిందితులు కేతేపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన వంగాల సైదులు అలియాస్ గణేష్ , మాడ్గులపల్లి మండలం పాములపాడు గ్రామాలకు చింతచర్ల దేవయ్య, ముక్కామాల మల్లేష్ లను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్టు ఆయన తెలిపారు. సమావేశంలో రూరల్ సీఐ కె. వీరబాబు, వేములపల్లి ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు ఉన్నారు.

# హైకోర్టు జడ్జిని ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే పల్లా

చేర్యాల జనవరి 11 అక్షత ప్రతినిధి:






చేర్యాల పట్టణ కేంద్రంలో శనివారం రాష్ట్ర హై కోర్ట్ జస్టిస్ బి. విజయసెన్ రెడ్డి చేతుల మీదుగా చేర్యాల జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ప్రారంభించిన సందర్భంగా, జడ్జిని పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించి,చేర్యాల నకాశి చిత్ర పటాన్ని అందజేసిన జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి. అనంతరం బిఆర్ ఎస్ పార్టీ నాయకురాలు తాడెం రజిత ఆధ్వర్యంలో చేర్యాల పట్టణ కేంద్రంలో సంక్రాంతి వేడుకల సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలో గెలిచిన మహిళలకు బహుమతులు మరియు చిన్న పిల్లలకు గాలిపటాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సంక్రాంతి వేడుకలను అక్క చెల్లెలు, పిల్లలు పెద్దలు అందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరుతూ పట్టణ మరియు మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి, కౌన్సిలర్లు, పట్టణ అధ్యక్షులు ఎం నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, నాయకులు వకలాభరణం నరసయ్య పంతులు, గదరాజు చందు, ఏ శ్రీధర్ రెడ్డి, పి వెంకటేశం, జింకల పర్వతాలు తాడం కృష్ణమూర్తి, యాట బిక్షపతి, రాళ్ల బండి చందు, కనకయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# దేశానికి సేవ చేసిన జవాన్ తిరుమల్ రెడ్డికి ఘన సన్మానం...!

జనగామ, అక్షిత ప్రతినిధి:



దేశానికి సేవ చేసే అవకాశం రావడం... తమ అదృష్టం అని ఆర్మీ జవాన్ బోడిగం తిరుమల్ రెడ్డి అన్నారు. దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, త్యాగం చేసి, దేశ సరిహద్దులో విధులు నిర్వహించి విరమణ అనంతరం... స్వగ్రామానికి తిరిగి వచ్చిన వీరుడికి గ్రామస్తులు పూలమాలలు వేసి ర్యాలీ నిర్వహించి, శాలువాలతో సన్మానం నిర్వహించి... ఘనంగా స్వాగతం పలికారు... స్వగ్రామంలోకి స్వాగతిస్తున్న గ్రామస్తులు... పెద్ద ఎత్తున ర్యాలీ... గ్రామ పెద్దలతో అంబేద్కర్ కు నివాళులు... జనగాం జిల్లా బచ్చన్నపేట మండలంలోని ఇటికాలపల్లి గ్రామానికి చెందిన బోడిగం చంద్రరెడ్డి పుష్ప దంపతుల కుమారుడు... బోడిగం తిరుమల్ రెడ్డి గత 20 సంవత్సరాల క్రితం ఉద్యోగ రీత్యా బార్డర్ సైనికుడిగా చేరి దేశ రక్షణలో ఎన్నో కష్టాలను ఎదుర్కొని దేశ రక్షణే ధ్యేయంగా కుటుంబాన్ని వదిలేసి, 20 సంవత్సరాలుగా ఢీల్లీ, శ్రీనగర్, జమ్మూ, పఠాన్ కొట్, ఉత్తర ఖండ్, కార్గిల్నాసిక్ వివిధ రాష్ట్రాల్లో ఏ స్వార్థం లేకుండా, దేశ ద్రోహులను గడ గడ లాడించి... అనుకున్న లక్ష్యాన్ని పూర్తి చేసుకొని... స్వగ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సైనికుడు బోడిగం తిరుమల్ రెడ్డి మాట్లాడుతూ... సైనికుడిగావెళ్ళడానికి యువత ఎవరు కూడా సందేహించకూడదని ఒకప్పుడు తాను సైనిక ఉద్యోగానికి వెళుతున్నప్పుడు తమ తల్లి దండ్రులు చాలా భయపడి వెళ్ళవద్దు అన్నారని, దేశ రక్షణ చేయడం నా లక్ష్యం నేను ఎలాగైనా వెళతానని తిరిగి వస్తే యువతకు ఆదర్శంగా ఉంటాను, ప్రాణాలు అర్పిస్తే దేశానికి అర్పించనని గర్వంగా ఉండాలని తల్లి దండ్రులకు తెలియ జేయడం జరిగిందని తెలిపారు. దేశ రక్షణలో భాగంగా తనకు ఏ పని అప్పజెప్పినా... సమర్థవంతంగా నిర్వహించి... ఉన్నతాధికారుల మెప్పు పొంది, ఒక సైనికుడిగా పదవీ విరమణ పొందడం ఆనందంగా ఉందన్నారు. సైనికుడిగా ఈ ప్రయాణంలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. సైనికుడిగా పదవి విరమణ పొంది వచ్చిన నన్ను ఇంత అభిమానంగా సన్మానించిన గ్రామస్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు అభిమానులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.





# లాండ్ లూజర్స్‌కు తీపి కబురు

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర జెన్కో డైరెక్టర్ అజయ్ కుమార్ త్వరలో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ కింద భూములు, ఇళ్లు కోల్పోయిన కుటుంబాల సభ్యులకు ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చే తీపి కబురు ఇవ్వనున్నట్టు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ తెలిపారు. వారిని హైదరాబాద్ లో ఎమ్మెల్యే బిఎల్ఆర్ కలిసి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరినట్టు తెలిపారు. గత కొన్ని ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న మొదుగుకుంటతండా, కపూర్ తండా ఆర్ అండ్ ఆర్ కు చెందిన వారికి 133 ఉద్యోగాలకు అతిత్వరలో తీపి కబురు ఇవ్వనున్నట్టు తెలిపారు. భూములు కోల్పోయిన వారికి ఆర్ఓఆర్లకు సంబంధించిన ఉద్యోగాల భర్తీ గురించి చర్చించారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నాంపల్లి చేనేత కార్మికులు

నాంపల్లి, అక్షిత న్యూస్:

మండల కేంద్రంలో అంగడి సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి నాంపల్లి చేనేత కార్మికుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాలాభిషేకం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన త్రిఫ్ట ఫండ్ ను చేనేత కార్మికులు ఒక వరంలాగా ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాట నుంచి చేనేత కార్మికులకు చేనేత భీమా మరియు త్రిఫ్ట ఫండ్ ను ఏర్పాటు చేయను చేనేత కార్మికుల బతుకులు మార్పులు తీసుకురావడం జరిగింది అందుకు కృతజ్ఞతలు భావంతో తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం చేనేత కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ట్రిఫ్ట్ ఫండ్ చేనేత భీమా ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషంతో ఉన్నారు. అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు సంగెపు గణేష్ ,పిల్లలమర్రి రంగయ్య , గుర్రం బిక్షమయ్య గుర్రం శ్రీరాములు గుర్రం భరతయ్య గుర్రం గణేష్ గుర్రం వెంకటేశ్వర్లు రుద్ర వెంకటేశ్వర్లు సంగెపు లక్ష్మణ్ తిరందాస్ వెంకటేష్ సంగెపు మల్లేష్ పిల్లలు మరి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# ఈ సినిమాతో మా బాండింగ్ డబులైంది

రాజమౌళి తర్వాత వందశాతం సక్సెస్ రేట్ ఉన్న దర్శకుడెవరంటే టక్కున వచ్చే సమాధానం అనిల్ రావిపూడి. ఏడాదిన్నర క్రితం 'భగవంత్‌కేసరి'తో బాక్సాఫీస్‌ని షేక్ చేసిన ఈ యంగ్ డైరెక్టర్.. 'సంక్రాంతికి వస్తున్నాం' అంటూ అసలు సిసలైన సంక్రాంతి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. వెంకటేశ్ హీరోగా దిల్‌రాజు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా శుక్రవారం విలేకరులతో ముచ్చటించారు అనిల్ రావిపూడి. వెంకటేష్‌గారితో చేసిన 'ఎఫ్ 2' పొంగల్‌కి వచ్చి పెద్ద హిట్ అయ్యింది. 'ఎఫ్3' కూడా పొంగల్‌కే తేవాలనుకున్నాం. కానీ కుదర్లేదు. ఈసారి చేసే సినిమా తప్పకుండా సంక్రాంతికే తీసుకురావాలని ఓపెనింగ్ రోజునే ఫిక్స్ అయ్యాం. ఓ రెస్క్యూ ఆపరేషన్‌కి సంబంధించిన కథ ఇది. సెకండాఫ్‌లో నాలుగురోజుల ప్రయాణం సాగించిన ఈ కథ.. సరిగ్గా సంక్రాంతి ముందు ల్యాండ్ అవుతుంది. అందుకే 'సంక్రాంతికి వస్తున్నాం' అనే టైటిల్ కరెక్ట్ అని కథ అనుకున్నప్పుడే ఫిక్స్ అయ్యాం.

# సెకండ్ ఇన్నింగ్స్‌లో కొత్త బాలకృష్ణను చూస్తారు

"ఆదిత్య 369'లోని శ్రీకృష్ణదేవరాయలు పాత్ర వేసిన మారువేషం నుంచి 'డాకు మహారాజ్' పుట్టింది. బాబీ అద్భుతమైన కథ తయారు చేశాడు. ఈ సినిమాకు పనిచేసిన అందరూ మనసుపెట్టి పనిచేశారు. అందరూ కెరీర్ కాస్త నెమ్మదించాక సెకండ్ ఇన్నింగ్స్ మొదలుపెడతారు. నేను సక్సెస్‌లో ఉండే మొదలుపెట్టాను. ఇకనుంచి కొత్త బాలకృష్ణను చూస్తారు. సంక్రాంతికి నేను చేసిన సినిమాలన్నీ దాదాపుగా విజయం సాధించాయి. ఆ సెంటిమెంట్‌ను ఈ సినిమాకూడా కొనసాగిస్తుందన్న నమ్మకంతోఉన్నా." అని నందమూరి బాలకృష్ణ అన్నారు. ఆయన హీరోగా బాబీ కొల్లి దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించిన చిత్రం 'డాకు మహారాజ్'. సంక్రాంతి కానుకగా ఈ నెల 12న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో బాలకృష్ణ మాట్లాడారు. 'బాలకృష్ణగారితో పనిచేస్తే ఆయన మాయలో పడిపోతాం.





# మా ప్రయాణంలో మరో ఘనత

"ఆర్ఆర్ఆర్' సమయంలో సినిమాను డాల్బీ విజన్‌లో గ్రేడ్ చేయాలనుకున్నప్పుడు జర్మనీ వరకు వెళ్లాల్సివచ్చింది. మనదేశంలో ఆ సదుపాయం లేకపోవడం నిరుత్సాహపరచింది. కానీ ఈ రోజు అన్నపూర్ణ స్టూడియోలో డాల్బీ విజన్ గ్రేడింగ్ సౌకర్యాన్ని చూసి థ్రిల్ అయ్యాను' అన్నారు ప్రముఖ దర్శకుడు రాజమౌళి. ఇటీవల హైదరాబాద్‌లో అన్నపూర్ణ స్టూడియోలో భారతదేశంలోనే మొట్టమొదటి డాల్బీ సర్టిఫైడ్ పోస్ట్‌ప్రొడక్షన్స్ ఫెసిలిటీ యూనిట్‌ను రాజమౌళి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..డాల్బీ విజన్‌లో సినిమాను చూడటం సరికొత్త అనుభవమని, ప్రతి ఫ్రేమ్‌లో స్పష్టతతో కథను మరో స్థాయికి తీసకెళ్తుందని అన్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ వైస్ ఛైర్మన్, అగ్ర హీరో నాగార్జున మాట్లాడుతూ 'అన్నపూర్ణ స్టూడియోస్ 50వ వసంతంలోకి అడుగుపెడుతున్న ఈ సందర్భంలో ఈ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం ఆనందంగా ఉంది. వర్చువల్ ప్రొడక్షన్‌లో అగ్రగామిగా ఉండాలనే లక్ష్యంతో ఇన్నోవేటివ్ ఆలోచనలతో ఈ ఫెసిలిటీని ఏర్పాటు చేశాం. ఇది మా ప్రయాణంలో మరో ఘనత' అన్నారు.



# క్లీవేజ్ షోతో కుర్రాళ్లను క్లీన్‌బోల్డ్ చేస్తున్న మేఘా శుక్లా

# బీచ్‌లో సూపర్ ఛిల్‌గా అలియాభట్..

గ్లామరస్ రోల్స్‌తోపాటు నటనకు ఆస్కారమున్న పాత్రలు చేస్తూ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారే భామల్లో టాప్‌లో ఉంటుంది బాలీవుడ్ హీరోయిన్ అలియాభట్ . గతేడాది జిగ్రా సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ భామ ప్రస్తుతం రెండు సినిమాలతో బిజీగా ఉంది. కాగా ప్రొఫెషనల్‌గా బిజీగా ఉండే ఈ బ్యూటీ షూటింగ్ పనుల నుంచి బ్రేక్ తీసుకుంది.





# ఉందిలే మంచికాలం..!

అదృష్టమంటే బెంగళూరు భామ నిధి అగర్వాల్‌దే అంటున్నారు అభిమానులు. కెరీర్ ఆరంభంలో వరుస సినిమాలు చేసిన ఈ భామ ఒక్కసారిగా రేసులో వెనకబడిపోయింది. మూడేళ్ల పాటు తెలుగులో సినిమాలకు దూరమైంది. అయినా ఎక్కడా నిరాశపడకుండా మంచి అవకాశాల కోసం ఎదురుచూసింది. ఏకంగా పవన్‌కల్యాణ్, ప్రభాస్ వంటి అగ్ర హీరోల సినిమా ఛాన్స్‌లు కొట్టేసింది.

# ప్రతిష్టాత్మకంగా పథకాలు అమలు

## 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు జారీ

## లబ్ధిదారుల గుర్తింపుకు సన్నద్ధం

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుకు అధికారులు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. శనివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పై పథకాల సంసిద్ధత, కార్యాచరణ ప్రణాళిక, పథకం ముఖ్య ఉద్దేశాలు, విధివిధానాలు, తదితర అంశాలపై జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు, ఆర్డీవోలతో సమావేశం నిర్వహించారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, రాష్ట్ర స్థాయి అధికారులతో హైదరాబాద్ లో నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయా పథకాల అమలుపై నిర్దేశించిన ఆదేశాలను జిల్లా కలెక్టర్ అధికారులకు వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలు చేయనున్న పథకాలలో రైతు భరోసా కింద వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే ప్రతి సంవత్సరం ఎకరాకు 12 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, భూభారతి (ధరణి పోర్టల్ )లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూముల గుర్తింపు, వ్యవసాయ యోగ్యం కానీ భూములను నిర్ధారించే పద్ధతి వివరాలను కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి రెండు విడతలుగా విడతకు 6000 రూపాయలు చొప్పున సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో నమోదైన భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబం, ఈ పథకం కింద జాబ్ కార్డు కలిగి ఉండి, 2023- 24 సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన వారు అర్హులని తెలిపారు. మరో పథకం కొత్త రేషన్ కార్డులకు సంబంధించి గ్రామ, మున్సిపల్ పట్టణ స్థాయిలో నూతన రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ స్థాయిలో ఎంపీడీవోలు, పట్టణ స్థాయిలో మున్సిపల్ కమిషనర్లకు ఈ బాధ్యతను అప్పగించడం జరిగిందని, వన్ స్టేట్ వన్ రేషన్ కార్డు పద్ధతిలో వీటిని పంపిణీ చేయడం జరుగుతుందని, అర్హత కలిగిన వ్యక్తి ఒకే ఒక రేషన్ కార్డులో మాత్రమే ఉండేలా ప్రభుత్వం ఆదేశించిందని వెల్లడించారు .ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి స్థలం ఉండి ఇల్లు లేని వారు, దారిద్ర రేఖకు దిగువనున్న వారు, అద్దె ఇండ్లలో నివాసం ఉండేవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇందులో వితంతువులు, భూమి లేని వ్యవసాయ కార్మికులు, పారిశుధ్య కార్మికులు, వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ నాలుగు పథకాల అమలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని చెప్పారు. ఈ పథకాల అమలుపై జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అధ్యక్షతన ఈ నెల 12 న ఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులతో ఉదయాదిత్య భవన్లో మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. నాలుగు పథకాల అమలుకు గ్రామ, మున్సిపల్ వార్డు స్థాయిలో బృందాలను ఏర్పాటు చేయాలని, బృందాలు ఈ నెల 15 లోగా క్షేత్రస్థాయి పరిశీలన షెడ్యూల్ ని రూపొందించాలని, 16 నుండి 20 వరకు క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలని, ఈనెల 21 నుండి 24 వరకు గ్రామాలు ,మున్సిపల్ వార్డులలో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించి గ్రామ సభల ఆమోదంతో లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని ,ఆదే సమయంలో అన్ని పథకాల కింద గ్రామసభలలో ఆమోదించిన లబ్ధిదారుల జాబితాలను డేటా ఎంట్రీ పూర్తి చేయాలని, 25 లోగా జిల్లా ఇన్చార్జి మంత్రిచే లబ్ధిదారుల జాబితాను ఆమోదం తీసుకుని, 26 నుండి పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పై కార్యాచరణను దృష్టిలో ఉంచుకొని గ్రామసభల షెడ్యూల్ జాబితాను వెంటనే తయారుచేసి సమర్పించాల్సిందిగా ఆమె ఆదేశించారు. అలాగే ఈ నెల 19 నుండి గ్రామాలలో గ్రామసభ షెడ్యూలెస్ పై టామ్ టామ్ ద్వారా ప్రజలకు తెలియజేయాలని, గ్రామసభల షెడ్యూల్ తో పాటు, పై పథకాలపై జిల్లా, మండల స్థాయిలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని, గ్రామ సభల్లో చేసిన తీర్మానాలు, జాబితాలను జాగ్రత్తగా భద్రపరచాలని చెప్పారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ పై నాలుగు పథకాలపై రూపొందించాల్సిన షెడ్యూలు, బృందాల ఏర్పాటు, గ్రామ సభల నిర్వహణ, అందుకు తగ్గ ఏర్పాట్లు తదితర అంశాలపై వివరించారు. రైతు భరోసా విధివిధానాలను వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్, నూతన రేషన్ కార్డులపై జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపై డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఇందిరమ్మ ఇండ్లపై గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్ తదితరులు వివరించారు. ఈ సమావేశానికి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్ఓ అమరేందర్ ,స్పెషల్ కలెక్టర్ నటరాజ్ ,జిల్లా అధికారులు హాజరయ్యారు.



# జర్నలిస్ట్ చద్రకర్‌కి నివాళులు:




**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నల్లగొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్ లో నల్లగొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ ముకేశ్ చంద్రకర్ కి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి అతనికి నివాళులర్పించారు. నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పులిమామిడి మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గాదె రమేష్ మాట్లాడుతూ కాంట్రాక్టర్ల చేతిలో అతి పాశవికంగా కిరాతకంగా హత్య చేయబడ్డ ముకేశ్ చంద్రకర్ కుటుంబానికి ఛత్తీస్ ఘడ్ ప్రభుత్వం న్యాయం చేయాలని ఆ హత్య చేసిన వారిని వెంటనే ఉరి వేయాలని డిమాండ్ చేశారు. చట్టాలు అమలుకు నోచుకునేలా చర్యలు తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రవి,వెంకట మధు, ఓడపల్లి మధు,బోగరి రామకృష్ణ, హరి, నవీన్, కత్తులు యాదగిరి, శ్రీనివాస్, శ్రీనివాస్ ఫోటో గ్రాఫార్, శోభన్ బాబు,చింత యాదగిరి, రెడ్డిపల్లి యాదగిరి, రాములు, చారి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పౌల్ట్రీ ముసుగులో మత్తు పదార్థాల ఉత్పత్తి

## కోళ్ల దాన వ్యాపారం నెపంతో

## అల్ప్రాజోలం దందా

## ప్రకాశం జిల్లా దర్శి కేంద్రంగా

## సాగుతున్న వ్యాపారం

## ఆల్ఫాజోలం తయారీ కేంద్రం గుట్టు రట్టు చేసిన

## తెలంగాణ ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్

## రూ.55లక్షల అల్ప్రాజోలం, ముడిసరుకు, తయారీ సామాగ్రి స్వాధీనం

## ఇద్దరు నిందితుల అరెస్టు... జ్యుడీషియల్ కస్టడీకి తరలింపు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ సరిహద్దు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక నుండి రాష్ట్రానికి అక్రమంగా సరఫరా అవుతున్న అల్ప్రా జోలం దందాకు చెక్ పెట్టాలని గత కొద్ది నెలలుగా



పటిష్ట నిఘాతో, పకడ్బందీ వ్యూహంతో ఉన్న తెలంగాణ ఎక్సైజ్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి స్టేట్ టాస్క్ ఫోర్స్ తో ఎక్కడికక్కడ ఆల్ప్రాజోలం తయారీ సరఫరా చేస్తున్న ముఠాలపై దాడులు చేయిస్తూ అల్ప్రాజోలం సరఫరాకు చెక్ పెడుతూ ఉన్నారు. ఈ క్రమంలో గతంలో ఘట్కేసర్, బోధన్, కామారెడ్డి, నిజామాబాద్ ప్రాంతాలకు అల్ప్రజూలం సరఫరా చేస్తున్న ముఠాల గుట్టు రట్టు చేసి వారిని కటకటాల వెనక్కి పంపారు. అరెస్టయిన రాజశేఖర్ రెడ్డి, వంటేరు కృష్ణ చైతన్యలను శనివారం మిర్యాలగూడ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి పంపుతూ ఆదేశించారు. అదేవిధంగా ఆంధప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణకు అల్ప్రాజోలం సరఫరా చేస్తున్న ముఠాపై గత కొంతకాలంగా నిఘా పెట్టిన ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్, ఎస్ టి ఎఫ్ బృందాలు ఈరోజు ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా దర్శి తాలూకా కేంద్రం నుండి తెలంగాణకు కారులో రవాణా చేస్తున్న అల్ప్రాజోలం మత్తుపదార్థాన్ని పకడ్బందీ సమాచారంతో మిర్యాలగూడలో పట్టుకొని నిందితులను అరెస్టు చేశారు. ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వివి కమలహాసన్ రెడ్డి ఆదేశాలతో ఎస్టిఎఫ్ ఏ టీమ్ ఎక్సైజ్ సూపరింటేండెంట్ అంజిరెడ్డి, సీఐ నాగరాజు లతో కూడిన బృందం శుక్రవారం దాచ్‌పల్లి అద్దంకి- నార్కట్ పల్లి రహదారిలో మిర్యాలగూడ చౌరస్తాలో తనిఖీలు చేపట్టారు. అద్దంకి నుంచి వస్తున్న మారుతి కారును తనిఖీ చేయగా అల్ప్రాజోలం మత్తుపదార్థాన్ని తెలంగాణకు తీసుకొని వస్తూ ఉన్న ముఠా పట్టుబడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా దర్శి తాలూకాలోని ఉమామహేశ్వరం ప్రాంతానికి చెందిన రాజశేఖర్రెడ్డి కెమికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసుకుని ఉపాధి కోసం గత కొన్ని సంవత్సరాల క్రితం హైదరాబాద్కు వచ్చి స్థిరపడినాడు. హైదరాబాదులో పనిచేసుకుంటూనే తన విలాసవంత జీవితానికి సరిపడా డబ్బులను సులువుగా సంపాదించాలని లక్ష్యంతో తన గ్రామంలో పౌల్ట్రీ ఫారాన్ని స్థాపించి, పౌల్ట్రీ వ్యాపారం ముసుగులో అల్ప్రాజోలం తయారీ యూనిట్ ని ఏర్పాటు చేసి అల్ప్రాజోలం తయారీకి తెరలేపినాడు. అప్పటినుండి తయారైన అల్ప్రజోలాన్ని తెలంగాణ, ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నాడు. తెలంగాణకు సరఫరా అవుతున్న అల్ప్రాజోలంకి చెక్కు పెట్టాలని గత కొంతకాలంగా పటిష్ట కార్యాచరణతో ఉన్న ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ తెలంగాణకు సరఫరా అవుతున్న అన్ని మార్గాలు, అన్ని ముఠాలపై పటిష్ట నిఘాను ఏర్పాటు చేయగా రాజశేఖర్ రెడ్డి ప్రకాశం జిల్లా దర్శి తాలూకాలోని ఉమామహేశ్వరం కేంద్రంగా అక్రమ వ్యాపారాన్ని సాగిస్తున్నల్ విషయం విశ్వసనీయ సమాచారంతో గత కొంతకాలంగా నిందితుడి కదలికలపై కన్ను వేసి ఉంచగా శనివారం నిందితుడు ప్రకాశం జిల్లాలోని, యూనిట్లో తయారైన అల్ప్రాజోలంను తన కారులో తీసుకు వస్తుండగా మిర్యాలగూడలో పట్టుకున్నారు. వెంటనే తెలంగాణ ఎక్సైజ్ స్టేట్ టాస్కోర్స్ బృందాలు ప్రకాశం జిల్లా దర్శి తాలూకాలోని ఉమామహేశ్వరంలో ఉన్న నిందితుడి కోళ్ల ఫారం ముసుగులో నడుపుతున్న అల్ప్రాజూలం అక్రమ యూనిట్ పై దాడి చేయగా ఫ్గత కొంతకాలంగా నిందితుడు చేస్తున్న అక్రమ దందా గుట్టు రట్టయింది. ప్రకాశం జిల్లా దర్శి తాలూకా ఉమామహేశ్వరంలో రాజు చెరువు సమీపంలో పౌల్ట్రీ ఫారం ముసుగులో నిందితుడు నడుపుతున్న అల్ఫాజోలం యూనిట్ యంత్ర సామాగ్రిని, ముడి సరుకును రాష్ట్ర ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ బృందాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. దాడుల్లో రూ. 55 లక్షల విలువైన 5.35 కేజీల ఆల్ఫాజోలం స్వాధీనం చేసుకున్నారు.

# ప్రతిభ కంటే న్యాయం ముఖ్యం

## అందరికి సమన్యాయం దక్కాలి

## ప్రొ. జి. హరగోపాల్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**




ప్రతిభ కంటే న్యాయం ముఖ్యమైందని, అందరికీ సమన్యాయం దక్కాలని, అన్యాయానికి గురైన వాళ్ళు ప్రశ్నిస్తే సమాజం చైతన్యవంతమవుతుందని ప్రొ.జి.హరగోపాల్ వ్యాఖ్యానించారు. ఉస్మానియా యూనివర్సిటీ, ఠాగూర్ ఆడిటోరియంలో ప్రొఫెసర్ సి. కాశీం అధ్యక్షతన జరిగిన "ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలుకై మేధావుల సంఘీభావ సభ"కి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణను సాధ్యమైనంత తొందరగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పీడిత కులాల తరపున ఈ సభలో మాట్లాడటం నాకు దొరికిన గొప్ప అవకాశమని అన్నారు. జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ ఒక జడ్జిగా అన్ని కోణాల నుండి శాస్త్రీయంగా పరిశీలించి ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అనేది రాజ్యాంగబద్ధమైన అని చెప్తున్నానని అన్నారు. మాల, మాదిగలు ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ సమస్యను పరిష్కరించుకొని భవిష్యత్తు ఉద్యమాల నిర్మాణంలో క్రియాశీలకంగా పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మరొక అతిథి ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాం మాట్లాడుతూ సమాన అవకాశాలు కల్పించడానికి ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ ఒక సాధనంగా ఉపయోగపడుతుందని, దానికి చట్టపరంగా, రాజకీయపరంగా ఉన్న ఆటంకాలను తొలగించి వర్గీకరణ అమలు అయ్యేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. సుదీర్ఘ పోరాటం చేసి విజయం ముంగిట్లో ఉన్న ఉద్యమాన్ని ఈ సందర్భంగా వారు అభినందించారు. మరొక ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలోని ఐక్య ఉద్యమాలకు పునాదిగా వర్గీకరణ ఉద్యమం పనిచేసిందని, ఈ వర్గీకరణ ఉద్యమం సూక్ష్మ స్థాయి సమస్యలను బయటకు తీసుకువచ్చిందని అన్నారు. వీలైనంత తొందరగా ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రొ. కె. నాగేశ్వర్ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అనే న్యాయమైన డిమాండ్తో గత 30 ఏళ్లుగా దండోర ఉద్యమం సాగుతుందని, ఈసారి తప్పనిసరిగా వర్గీకరణ జరిగి రిజర్వేషన్ ఫలాలు అందరికీ సమానంగా అందుతాయని అన్నారు. జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ ను వర్గీకరించి తీరాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలందరికీ ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యా, వైద్యం కల్పించే విధంగా భవిష్యత్తు ఉద్యమాలు నిర్మాణం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న, డా. కె. శ్రీనివాస్, డా. నందిని సిధారెడ్డి, విమలక్క, ప్రొ. సూరెపల్లి సుజాత, ప్రొ. భాంగ్య భూక్యా, ప్రొ. ఈసం నారాయణ, ప్రొ. ఆరెపల్లి రాజెందర్, బూరం అభినవ్, గజవెల్లి ఈశ్వర్, డా.పృథ్వీరాజ్ యాదవ్,తెలంగాణ విఠల్, వెంకట్ మారోజు, అన్ని జిల్లాల నుంచి ఉద్యోగస్తులు, మేధావులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు.

# నిషేధిత ఆల్ప్రాజోలం డ్రగ్ తయారీ ముఠా గుట్టు రట్టు చేసిన సంగారెడ్డి జిల్లా పోలీసులు.




**సంగారెడ్డి జనవరి 11 అక్షిత బ్యూరో:**

డ్రగ్స్ నియంత్రణలో భాగంగా దర్యాప్తు చేపట్టిన సిసిఎస్ పోలీసులు సుధీర్ గౌడ్ అనే వ్యక్తిని ప్రధాన నేరస్తునిగా గుర్తించినట్లు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గత నెల డిసెంబర్ 31న గుమ్మడిదల పోలీసు స్టేషన్ లో కేసు నమోదైన వ్యక్తి పరారీలో ఉన్న ప్రధాన నిందితుని కోసం దర్యాప్తు ప్రారంభించిన గుమ్మడిదల, సిసియస్ పోలీసుల పరిశోధనలో భాగంగా ముత్తంగి గ్రామానికి చెందిన సుధీర్ గౌడ్ అను వ్యక్తి ప్రధాన నేరస్తునిగా గుర్తించడం జరిగిందన్నారు. నిన్న శుక్రవారం సాయంత్రం సుధీర్ గౌడ్ తన ఫోర్డ్ కార్ నెంబర్: %ూ 15 ఖీణ% 2767 లో ముత్తంగి నుండి మెదక్ వెళు న్నట్లుగా గుర్తించి, అతని వాహనాన్ని మంబాపూర్ గెట్ వద్ద పట్టుకుని విచారించగా సుధీర్ గౌడ్ పై కేసులో తన నేరాన్ని అంగీకరించి, ప్రస్తుతం కూడా అల్ప్రాజోలంను అమ్ముటకు గాను మెదక్ వెళుతున్నట్లుగా చెప్పినట్లు ఆయన అన్నారు. గిర్మగౌని సుధీర్ గౌడ్ జీవనోపాది కోసం బీరంగూడలో నివాసం ఉంటూ, డబ్బు సంపాదన మీద దూరాశతో 2014 సుధీర్ గౌడ్ అతని భార్య శ్రీవాణి మరియు అతని తమ్ముడు ప్రభుగౌడ్ లు కమిషన్ కు కల్లులో కలిపే నిషేదిత అల్ప్రాజోలం మత్తు మందును అమ్మే అనుభవంతో 2017 లో కానుకుంటకు చెందిన విశాల్ గౌడ్ అనే వ్యక్తిని పరిచయం చేసుకుని అతని నుండి అల్ప్రాజోలం తీసుకొని అమ్మేవారు. 2020 లో గుమ్మడిదలకు చెందిన సాయిగౌడ్ అనే వ్యక్తిని పరిచయం చేసుకుని అతని నుండి అల్ప్రాజోలం కొని అమ్మేవాళ్లు. ఆ తరువాత విశాల్ గౌడ్ ముత్తంగికి చెందిన బీశ్వేశ్వర్ సింగ్ ను పరిచయం చేయగా, అప్పటి నుండి వీరందరూ కలిసి ఈ నిషేదిత అల్ప్రాజోలం వ్యాపారం చేస్తూ, కమిషన్ ద్వారా వచ్చే డబ్బులు సరిపోక, అట్టి వ్యాపారంలో అధిక లాభాలను చూసి, సొంతంగా వ్యాపారం చేయాలని నిర్ణయించుకొని, బీశ్వేశ్వర్ సింగ్ కు ్నట్లు,నిందితుల గిర్మగౌని సుధీర్, బిశ్వేశ్వర్ సింగ్,రాజేశ్వర శర్మ జోషి,

గిర్మగౌని శ్రీవాణి, బోడ శశి కుమార్, వీరి దగ్గర నుండి 740 గ్రాముల నిషేధిత ఆల్ప్రాజోలం, 3- కార్లు, 6 సెల్ ఫోన్ లు స్వాధీన పరుచుకున్నట్లు ఆయన తెలిపారు. వీరి వద్ద సుమారు 60 కోట్ల విలువ గల ఆస్థులు గుర్తించడం జరిగిందని అన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



## తెలంగాణ దిక్సూచి

ఆదివారం, 12 జనవరి 2025 | పేజీలు : 8

### ప్రజలకు మంచి జరగాలంటే న్యాయవాదులు ఉత్సాహంతో పనిచేయాలి



వార్త 8లో

# ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ సర్వరోగ నివారిణి

### తూచ తప్పకుండా అమలు

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



నాగార్జున సాగర్, అక్షిత ప్రతినిధి :

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం తూచా తప్పకుండా.. సంపూర్ణంగా అమలు బాధ్యత నేనే తీసుకుంటానని, వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన నాగార్జునసాగర్ లో ఏర్పాటు చేసిన ఆదివాసీలు, గిరిజనుల శిక్షణ శిబిరం ముగింపు సమావేశంలో మాట్లాడారు. ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ కి సంబంధించి తాను చీఫ్ విప్ గా ఉన్న సమయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను సమావేశపరిచి అధిష్టానానికి ఒక నివేదిక ఇచ్చి తూచా తప్పకుండా అమలు చేయాలని కోరామన్నారు. ఆ తర్వాత తాను డిప్యూటీ స్పీకర్ గా ఉన్న సమయంలోనే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ఆమోదం పొందిందని...మిగతా 2లో



## ఘనంగా వడ్డెర ఓబన్న 218 వ జయంతి వేడుకలు

వార్త 8లో



## బీజేపీ మండల అధ్యక్షునికి ఘనంగా సన్మానం

వార్త 8లో

## శాలిగౌరారంలో కూడారై వేడుకలు

శాలిగౌరారం, అక్షిత న్యూస్ :

ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా శాలిగౌరారంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో శనివారం కూడారై ఉత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా 108 గంగాళ్లలో పాయసం ఆరగింపు జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మ కర్తలు శేషం రత్నమాచార్యులు, శేషం జగన్మోహనాచార్యులు, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తల్లిదండ్రులు చామల అరుణ-వాసుదేవరెడ్డి, చాడ హాతీష్ రెడ్డి, గోదల ప్రశాంతి -వెంకటరెడ్డి దంపతులు, చామల ఊర్మిళ, హైమావతి తదితరులు పాల్గొన్నారు.



## ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారంకై ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి

### ఎమ్మెల్యే బిఎల్ఆర్‌కు ఆశా వర్కర్ల వినతి



వార్త 2లో



## మంత్రి పొంగులేటికి ఘన స్వాగతం పలికిన అభిమాని గాలిబ్ పాషా

వార్త 8లో

# ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ సర్వరోగ నివారిణి

(మొదటి పేజీ తరువాయి)



తెలిపారు. ఈ చట్టాన్ని మొదలు పెట్టిన వ్యక్తిగా, బిల్లును ఆమోదింప చేసిన వ్యక్తిగా నాకు సంపూర్ణ అవగాహన ఉంది.. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా, ఆర్థిక మంత్రిగా పార్టీ నాకు అవకాశం ఇచ్చింది, అమలు చేసే బాధ్యత తనపై సంపూర్ణంగా ఉందని తెలిపారు. సబ్ ప్లాన్ చట్టం సర్వరోగ నివారిణిగా అభివర్ణించారు. అన్ని శాఖల సెక్రటరీలను సమావేశపరచి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ప్రకారం నిధుల కేటాయింపు జరుగుతుందా? లేదా? అని నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించాను. ఇప్పటికే రోడ్లు ,భవనాలు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు నివేదిక సమర్పించారని, మిగిలిన వారితో నివేదికలు తెప్పించి త్వరలో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద 10 శాతం నిధులు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదే... రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఉండటంతోనే సబ్ ప్లాన్ చట్టం అమలు చేయగలుగుతున్నామని ప్రజల్లో గట్టిగా ప్రచారం చేయాలని ఆదివాసీ ప్రజాప్రతినిధులను డిప్యూటీ సీఎం కోరారు. ఐటీడీఏలను పునర్జీవింప చేస్తాం, వాటికి కావాల్సిన బడ్జెట్ కేటాయించి నిరుద్యోగులకు శిక్షణ కల్పించి స్వయం ఉపాధిని కల్పిస్తాం అన్నారు.ఈ దేశ సంపద, వనరులు ఇక్కడి ప్రజలకే థామశా ప్రకారం అందాలి తప్ప కార్పోరేట్ శక్తులకు కాదు అన్నారు. భారత రాజ్యాంగాన్ని బలహీనపరచాలని, రాజ్యాంగం ద్వారా సామాన్యులు పొందిన హక్కులను కాలరాసేందుకు కుట్ర జరుగుతుంది అన్నారు. రాజ్యాంగాన్ని రక్షిస్తే అది మనందరినీ రక్షిస్తుంది, రాజ్యాంగాన్ని రక్షించేందుకు రాహుల్ గాంధీ నడుము బిగించారు సంవిధాన్ సమ్మేళన్ పేరిట ఆయన దేశవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని వారు వేగంగా అడుగులు వేస్తున్నారు అంతే వేగంగా పార్టీ శ్రేణులు రాజ్యాంగ రక్షణకు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పీసా చట్టాన్ని, అటవీ హక్కుల చట్టాన్ని 100% సంపూర్ణంగా అమలు చేస్తాం అన్నారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు తాను చేపట్టిన పాదయాత్రలో ఇందిరమ్మ ప్రభుత్వం వస్తుందని ఇల్లు లేని నిరుపేద ఎస్సీ, ఎస్టీలకు చెప్పాను. కోరి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో హక్కులు కాదు మాట్లాడే స్వేచ్ఛను కోల్పోయాం అని రాష్ట్ర ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చారు అని అన్నారు. తెచ్చుకున్న ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తున్నాం. పది సంవత్సరాలుగా ఇల్లు లేని పేదలకు 22,500 కోట్లు ఖర్చుపెట్టి మొదటి దశలో నాలుగున్నర లక్షల మందికి రాష్ట్రంలో ఇల్లు నిర్మించనున్నాము. ఐదు లక్షల వ్యయంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నాం ఎస్సీ ఎస్టీలకు అదనంగా ఒక లక్ష రూపాయలు జత చేసి ఆరు లక్షల వ్యయంతో ఇల్లు నిర్మించనున్నాము.ఈ దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 12,000 చొప్పున ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద అందించబోతున్నాము.సాగు యోగ్యమైన భూములన్నిటికీ రైతు భరోసా కింద జనవరి 26 నుంచి 12,000 జమ చేయబోతున్నాం. కాంగ్రెస్ వస్తే రైతు భరోసా ఉండదని బిఆర్ ఎస్ నేతలు ప్రచారం చేశారు కానీ మేము 10 వేలకు మరో రెండు వేలు కలిపి 12000 రైతుల ఖాతాలో జమ చేయబోతున్నాం అన్నారు. కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం ఇవ్వబోతున్నాం. ఈ పథకాలన్నిటిని కాంగ్రెస్ కార్యకర్తలు ధైర్యంగా ఊరురా విస్తృతంగా ప్రచారం చేయాల్సిన బాధ్యత చేపట్టాలన్నారు.ఆదివాసీలు భూమిని తల్లిగా, నదులను రక్తం మాంసాలుగా భావిస్తారు, వాటి నుంచి వారిని దూరం చేస్తే ప్రాణం లేని శవాలతో సమానం. ఆదివాసీలపై ప్రేమ లేని వారు వాటి నుంచి వారిని దూరం చేసే ప్రయత్నం వేగంగా చేస్తున్నారని ఆరోపించారు. దేశ స్వతంత్రం కోసం రాంజీ గోండు, కొమురం భీం, బిర్సా ముండా పెద్ద ఎత్తున పోరాటం చేశారని, దేశ స్వతంత్రం కోసం ప్రాణాలు సైతం ఇచ్చేందుకు వెనుకాడని ధీరోదాతులు ఆదివాసీలు, గిరిజనులు అన్నారు. హక్కులను స్వేచ్ఛగా ప్రశ్నించే చట్టాలను తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వాలే అన్నారు. పిసా, అటవీ హక్కులు, మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం, ఆర్ ఓ ఆర్, ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం చట్టాలు ఇ0దుకు నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు తెచ్చిన చట్టాలను అమలు చేసుకునే బాధ్యత కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు అందరి పైన ఉందని తెలిపారు. అటవీ హక్కుల చట్టం ద్వారా వచ్చిన భూముల్లో విద్యుత్ సౌకర్యం పొందేందుకు లైన్లో వేసే క్రమంలో అటవీ శాఖ నుంచి ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో ఆ భూముల్లో సోలార్ పవర్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి, మోటార్ల ద్వారా ఆయా భూములు సాగులోకి తెచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు.సౌర శక్తి ఉత్పత్తికి అవసరమైన అన్ని ఏర్పాట్లను ప్రభుత్వమే చేస్తుందని తెలిపారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తాం..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించేవరకు బిఓసి రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కె.నర్సింహ్మారెడ్డి అన్నారు. శనివారం రోజు గచ్చిబౌలి భవన నిర్మాణ కార్మికుల లేబర్ అడ్డా దగ్గర జరిగిన సమావేశంలో ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడారుభవన నిర్మాణ కార్మికులు పనుల కోసం గంటల తరబడి ఎదురుచూసే లేబర్ అడ్డాల దగ్గర మౌలిక సదుపాయాలు మంచినీళ్లు, టాయిలెట్స్ లేక చాలా అవస్థలు పడుతున్నారని ఆయన ఆవేదన చెందారు.భవన నిర్మాణ కార్మికులు పని ప్రదేశాలలో కిందపడి చనిపోయిన గాయాలైన భవన నిర్మాణ యాజమాన్యాలు ఆదుకోవడంలో విఫలమైతున్నాయని ఆయన విమర్శించారు.ఇతర రాష్ట్రాల నుండి వచ్చి పనిచేస్తున్న కార్మికులతో ఈ పనులు చేయిస్తూ ప్రమాదంలో గాయపడిన చనిపోయిన ఎవరికి తెలియకుండా రాత్రికి రాత్రి పంపించే తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని ఆయన ఆవేదన చెందారుభవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు శంషాబాద్ లో ఏప్రిల్ 21 మరియు 22 తేదీలలో జరుగుతున్నాయని వాటిని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిఓసి శేర్లింగంపల్లి నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసును చేదించిన మియాపూర్ పోలీసులు



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి... మియాపూర్ లిమిట్స్ హఫీజ్ పెట్ రైల్వే స్టేషన్ వద్ద ఈ నెల 5 న ఓ గుర్తుతెలియని. వ్యక్తి చనిపోయినట్లు సమాచారం అందింది కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన పోలీసులు చనిపోయిన వ్యక్తి ని మహారాష్ట్ర కు చెందిన కేశవ్ బంగర్( 39 ) గుర్తించారు అయితే ఈ హత్య కేసును ఛాలెంజింగ్ గా తీసుకున్న మియాపూర్ ఇన్స్ పెక్టర్ క్రాంతి కుమార్ తన బృందం తో పాటు ఎస్ ఓ టీ మాదాపూర్.జోన్ ఇన్స్ పెక్టర్ ఎన్ సంజయ్ తన బృందం తో కలసి తమదైనా శైలిలో విచారణ చేపట్టి నిందితులను పట్టుకోవడం జరిగింది ఈ విషయం పై మీడియా సమావేశం నిర్వహించిన ఏసీపీ నరసింహ రావు మాట్లాడుతూ ఈ నెల 5 న హఫీజ్ పెట్ రైల్వే స్టేషన్ లో జరిగినటువంటి గుర్తుతెలియని వ్యక్తి హత్య కేసుకు సంబంధించి సమాచారం అందటం తో. వెంటనే స్థానిక పోలీస్ ఇన్స్ పెక్టర్ క్రాంతి కుమార్ వాళ్ళ సిబ్బందితో కలసి వెళ్లి దర్యాప్తు చేపట్టటం జరిగింది చనిపోయిన వ్యక్తి ఎవరనేది తెలియరాలేదు కాకపోతే తల పగిలి చనిపోవడం తో ఇది కచ్చితంగా హత్య జరిగిందని నిర్ధారించి కేసు నమోదు చేసుకోనీ దర్యాప్తు ప్రారభించిన ఈ కేసులో మఖ్యాంగ మియాపూర్ ఇన్స్ పెక్టర్ క్రాంతి కుమార్ .నర్సింహ రెడ్డి . రాజేశ్వర్ రెడ్డి మరియు మాదాపూర్ ఎస్ ఓ టి ఇన్స్ పెక్టర్ . ఎన్ సంజయ్ వారి సిబ్బంది ఈ కేసును ఛాలెంజింగా తీసుకొని విచారణ చేపట్టి టెక్నికల్ క్లూస్ తో తారీకున మృతుడికి ఎటువంటి పని దొరకకపోవడం తో ఈ ముగ్గురు నిందితులైన ) ఈ ముగ్గురు కూడా కర్ణాటకాకు సంబంధించిన వ్యక్తులు.

# ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారంకై ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి

## ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు ఆశా వర్కర్ల వినతి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, జిల్లా నాయకులు దాయనంద్ లు డిమాండ్ చేశారు. శనివారం ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశా వర్కర్లకు నిర్ణీత వేతనం రూ.18,000లు ఇవ్వాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రూ.50 లక్షల ఇన్సూరెన్స్ అవకరం కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని పెన్షన్ జీతంలో సగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో కమిషనర్ ఇచ్చిన హామీల ప్రకారం సంవత్సరానికి 20 రోజుల సెలవు ఇవ్వాలని ఆదివారం పండుగ రోజులలో సెలవు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రసూతి సెలవులు ఆరు నెలలు ఇవ్వాలని, నాణ్యమైన యూనిఫామ్ ఇవ్వాలన్నారు. బకాయిలు ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు, పరిష్కారం కోసం అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఆశావర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మహేశ్వరి, పద్మ, లక్ష్మీ, జయమ్మ, సరితా, శారద, కళావతి, విఘ్నేశ్వరిలున్నారు.



# పండుగ సందర్భంగా ఇళ్ల కి తాళం దొంగతనాలు జరగకుండా జాగ్రత్త లు సూచిస్తున్న చందానగర్ పోలీసులు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**




సంక్రాంతి పండుగ సందర్భంగా ఇక్కడ నివసిస్తున్నట్టువంటి పొరుగూరు వారు తమ సొంత ఊర్లకు వెళ్తున్న సందర్భంగా ఇళ్ళకి తాళాలు వేసి ఉన్న సమయం లో ప్రజలు దొంగల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని చందానగర్ పోలీస్ వారు ప్రజలను సూచిస్తున్నారు.. సైబరాబాద్ కమిషనరేట్, మాదాపూర్ జోన్, చందానగర్ పోలీస్ వారు ప్రజలు అప్రమత్తంగా మరియు అవగాహనతో ఉండాలని చందానగర్ వాసులకు తెలియజేసేందుకు గుడ్ సిటిజన్ అవార్డు గ్రహీత దొంతి సత్యనారాయణ గౌడ్ మరియు ఆయన కుమారుడు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొంతి కార్తీక్ గౌడ్ ల ఆధ్వర్యంలో ఆటోలకు జాగ్రత్తలు కలిగినట్టువంటి ఫ్లెక్సిలను, సౌండ్బాక్సును వారి సొంత కర్చుతొ అమర్చి చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలు నివాసం ఉంటున్న వీధుల్లో మరియు రద్దీ ప్రదేశాలలో ఆటోను డ్రైవరు సహాయంతో తిప్పించడం జరుగుతుంది, ఈ యొక్క కార్యక్రమాన్ని చందానగర్ పోలీస్ స్టేషన్ నందు సి.ఐ. పాలవెళ్ళి మరియు డి. ఐ. రవికుమార్ ఆదేశాల మేరకు ఎస్. ఐ. ఆంజనేయులు సమక్షంలో ఆటోను చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలు నివాసం ఉంటున్న వీధుల్లో మరియు రద్దీ ప్రదేశాలలో ఆటోను తిప్పించడం కోసం పైన తెలిపిన పోలీసు వారు ఆటోను ప్రారంభించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో చందానగర్ ఎస్. ఐ. అంజినేయులు, క్రైమ్ జందార్లు శ్రీనివాస్ రెడ్డి, సాదిక్ అలీ, పద్మనాథంలతో పాటు గుడ్ సిటిజన్ అవార్డు గ్రహీత దొంతి సత్యనారాయణ గౌడ్ ఆయన కుమారుకు శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొంతి కార్తీక్ గౌడ్, ఆనంద్ గౌడ్, నరేష్ పాల్గొన్నారు.

# మాదిగల వేయి గొంతులు లక్ష డప్పుల మహాసభను విజయవంతం చేయాలి





**మాడుగులపల్లి అక్షిత ప్రతినిధి:**

ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరగబోయే మాదిగల వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహాసభను విజయవంతం చేయడం కొరకు మాడుగులపల్లి మండల కేంద్రంలో శనివారం కళాకారుల ప్రచార యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం ఎస్ పి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న పాల్గొని మండల కేంద్రంలో డప్పు చప్పులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కందుకూరి సోమన్న మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ సారధ్యంలో 30 ఏళ్ల మాదిగల ఆత్మగౌరవ పోరాటానికి అంతిమంగా జరుగుతున్న మాదిగల వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహాసభను మాదిగలందరూ ఐక్యంగా పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మచ్చ ఏడుకొండలు,మడుపు శీను,దైద సత్యం,బకరం శ్రీను,మునుగోటి యాదయ్య, ఎం జె ఎఫ్ మిర్యాలగూడ డివిజన్ ఇంచార్జ్ దర్శనం రాంబాబు మాదిగ,దర్శనం శ్యాంప్రసాద్ మాదిగ ,బోడ సునీల్ మాదిగ ,ఇరుగు శ్రీశైలం మాదిగ, చెరుకుపల్లి రాజు మాదిగ,బొల్లెంపల్లి శ్రీను మాదిగ, చిట్యాల సురేందర్ మాదిగ, గుడుగుంట్ల శ్రవణ్ మాదిగ,కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాలలో పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌ను ఏర్పాటు చేయాలి

## జనగామ నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి వినతి

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి కి వినతిపత్రంఅందించడం జరిగింది.అనంతరం ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఆముదాల రంజిత్ రెడ్డి మాట్లాడుతూ చేర్యాల మండలంలో పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. చేర్యాల లో దాదాపు 700 నుంచి 900 విద్యార్థులు చేర్యాల పట్టణంలో మరియు మండల కేంద్రంలో చదువుతున్నారని. పోస్ట్ మెట్రిక్ రాష్ట్రంలో ఏర్పాటు చేస్తే విద్యార్థులకు అందుబాటులో ఉంటదని దానివల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని వారు అన్నారు.తక్షణమే ప్రభుత్వానికి ఒత్తిడి తీసుకురావాలని కోరారు. చేర్యాలలో పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ఏర్పాటు చేస్తామని స్థానిక ఎమ్మెల్యే పల్లారేశ్వర్ రెడ్డి కూడా హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్, డివిజన్ నాయకులు తాడూరు విక్రమ్, లెనిన్ రాకేష్, పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని పెర్కవేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ఎడ్లపల్లి నరేందర్రావు అనారోగ్య సమస్యలతో హాస్పిటల్లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి శనివారం వారి స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పుల్లూరు దామోదర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి, రెంటాల గోవర్ధన్ రెడ్డి, రాయపర్తి మండల సోషల్ మీడియాకో ఆర్డినేటర్ బండి రాజేంద్ర ప్రసాద్, నాయకులు పెర్కవేడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తీగల సాయిలు అప్పడి నరసింహ రావు, కందికట్ల యకయ్య గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మాదిగ జేఏసీ కరపత్రం ఆవిష్కరణ

## -ఫిబ్రవరి 2న జరిగే మాదిగ యువ గర్జన జయప్రదం చేయండి

## -మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టే గురుమూర్తి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో ఫిబ్రవరి 2న మాదిగ జేఏసీ ఫౌండర్ చైర్మన్ పీడమర్తి రవి ఆధ్వర్యంలో జరిగే యువ గర్జన కరపత్రం ఆవిష్కరణ చేసారు.ఖమ్మం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాదిగ జేఏసీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షలు మట్టే గురుమూర్తి,మాదిగ జేఏసీ ఖమ్మం జిల్లా యూత్ అధ్యక్షులు రాయల రాంబాబు మాట్లాడుతూ ఫిబ్రవరి 2న డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీలో జిరిగే మాదిగ విద్యార్థి యువ గర్జన గర్జన సభను విజయవంతం చేయాలి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోని ఎస్సి వర్గీకరణ త్వరతగిన పూర్తి చేసి మాదిగలకు న్యాయం చెయ్యాలిన్నారు.

వచ్చే ఎన్నికలో గ్రామ పంచాయతీ మొదలు జెడ్పిటిసి ఎంపీపీ కార్పొరేషన్ ఎన్నికలలో మాదిగలకు ప్రతిపక్షం అధికార పక్షం అవకాశం కల్పించాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు.ఈ పత్రిక సమావేశంలో పాలేరు నియోజకవర్గ మాదిగ జేఏసీ అధ్యక్షులు జిల్లా విజయ్ కుమార్ మాదిగ జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం...!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం, జిల్లాలోని క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆర్డీవోలు, ఎస్డీసీలు, సంబంధిత జిల్లా అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్ లతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన విధివిధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించి, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా, మండల స్థాయి అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని, క్రియాశీల పాత్రను పోషించాలని పేర్కొన్నారు.

### రైతు భరోసా పథకం

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరాకు రూ. 6000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 భూ భారతి (ధరణి) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా చెల్లిస్తుందని, అలాగే ఇళ్లు (లేదా) కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు, రియల్ ఎస్టేట్ భూములు, లేఅవుట్ చేసిన భూములు, నాలా కన్వర్షన్ చేసిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములు, రాళ్ళు, రప్పలు, గుట్టలతో నిండి, సాగుకు అనువుగా లేని భూములను గుర్తించి, తొలగించాలని సూచించారు. ఈ నెల 14, 15వ తేదీల్లో ఈ భూముల వివరాలను సేకరించాలని, 16వ తేదీ నుంచి ప్రతి రెవెన్యూ గ్రామాల వారీగా ఏఈఓ, ఆర్ఐ, సర్వేయర్ లు ఒక బృందంగా ఏర్పడి, కలిసికట్టుగా పనిచేయాలని, ఇందుకోసం ఆయా మండలాల తహసీల్దార్, మండల వ్యవసాయాధికారి బాధ్యులుగా ఉంటారని, వారు సంయుక్తంగా జాబితాలోని అన్ని సర్వే నంబర్ లను క్షేత్రస్థాయిలో సందర్శించి, వ్యవసాయానికి యోగ్యం కానీ భూములను ధృవీకరించుకోవాలని ఆదేశించారు. 3 లేదా 4 గ్రామాలకు కలిపి ఒక మండల స్థాయి క్లస్టర్ నోడల్ అధికారిని నియమించాలని, అలాగే ఈ ప్రక్రియ మొత్తాన్ని మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులన్నీ క్రోడీకరించుకోవడంతో పాటు గ్రామాల మ్యాపులను పరిశీలించాలన్నారు. ఈ యోగ్యం కాని భూముల జాబితాను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా రూపొందించాలని, ఈ జాబితాను గ్రామ సభల్లో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, చర్చించిన తర్వాతనే వెల్లడించాలని తెలిపారు.

### ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమి లేని వ్యవసాయ కూలి కుటుంబానికి రూ. 6000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 నగదు సాయం అందించనున్న నేపథ్యంలో 2023-24 సంవత్సరానికి గాను కనీసం 20 రోజులు ఉపాధి హామీ పని దినాలు పూర్తిచేసుకున్న భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఇందుకోసం రాష్ట్రస్థాయి నుంచి జిల్లాల వారీగా వచ్చిన ముసాయిదా అర్హుల జాబితాలో లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియలో భాగంగా ఉపాధి హామీ కూలీ గుర్తింపు కార్డును, ఆధార్ కార్డుతో లింక్ చేయాలని, లేని వాటిని నవీకరించాలని, ఈ ప్రక్రియకు బాధ్యులుగా ఎంపిడిఓ ఉంటారని, ఎంపిడిఓలు, ఎంపిఓలు సమన్వయంతో పనిచేయాలని, అలాగే ప్రతి గ్రామ సభల్లో ఈ జాబితాను ప్రచురించాలని, చదివి వినిపించాలని, ఎలాంటి అపోహలు తలెత్తకుండా గ్రామ సభల్లో చర్చించి, ఆమోదించడం జరుగుతుందని సూచించారు. ఒకవేళ ఏమైనా అభ్యంతరాలు గ్రామ సభల్లో వస్తే, వాటిని స్వీకరించి, పరిశీలించి, పది రోజుల్లోగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### కొత్త రేషన్ కార్డులు

కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు) పథకంలో భాగంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. జిల్లాలో మొత్తం (1,78,000) గృహాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర స్థాయి నుంచి అన్ని జిల్లాల వారీగా కుల గణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని పేద కుటుంబాల జాబితా ప్రకారం పరిశీలించాలని, ఇందుకోసం జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), డీసీఎస్ఓ పర్యవేక్షకులుగా వ్యవహరించాలని, మండల స్థాయిలో ఎంపిడిఓ, మున్సిపాలిటీలో మునిసిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులుగా ఉంటారని, అలాగే భూములు, ఆదాయం తదితర అంశాలను రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు గుర్తించాలని, పంచాయతీ కార్యదర్శులు కుటుంబాల వివరాలను సేకరించాలని సూచించారు. అందుకు సంబంధించిన ఫీల్డ్ వెరిఫికేషన్ ఫార్మ్ లో కుటుంబాల సమగ్ర వివరాలను తప్పులు లేకుండా నమోదు చేసి, ఈ ముసాయిదా జాబితాను గ్రామ, వార్డు సభల్లో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, చర్చించిన తర్వాతే అమోదించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

### ఇందిరమ్మ ఇళ్ల పథకం

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద జీఓ నంబర్ 7 ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న గృహాలు, ఇళ్లు లేనివారు, పూరిగుడిసెలు ఉన్నవారు, అద్దె ఇళ్లలో నివాసం ఉన్నవారు, నిర్మాణానికి స్థలం ఉన్నవారు అర్హులను తెలిపారు. ఇందులో భాగంగా మట్టి గోడలు, పైకప్పు లేని గృహాలు, వితంతువులకు, భూమిలేని వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే జిల్లాలో సర్వే చేసిన దానిలో మొత్తం (32,448) కుటుంబాలను అర్హులుగా గుర్తించామని పేర్కొన్నారు. ఇందుకోసం ఈ నెల 18 లోగా ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్ లాగిన్ లలో ఎటువంటి లోపాలు దొర్లకుండా సూపర్ చెక్ ను పూర్తిచేయాలని ఆదేశించారు. ఒక కుటుంబానికి ఒకటే ఇల్లు కేటాయించేందుకు గాను ఏఐ, జియో ట్యాగింగ్ ద్వారా డీడూప్లికేషన్ చేయాలని సూచించారు. అలాగే ఏమైనా పొరపాట్లు ఉంటే పీడీ హౌసింగ్ కు పంపించాలని, వివరాలను సరిదిద్దేందుకు ఎడిట్ ఆప్షన్ కల్పించినట్లు వివరించారు. అదే విధంగా గ్రామ సభల నిర్వహణకు యాక్షన్ ప్లాన్ ను తయారు చేయాలని, గ్రామ సభలకు ఆర్ఐ, ఏఈఓ, పంచాయతీ కార్యదర్శి బృందంగా ఏర్పడాలని, వార్డు సభలకు వార్డు అధికారి, డిప్యూటీ తహసీల్దార్, ఏఈ బృందంగా ఉండాలని, 4 (లేదా) 5 గ్రామాలకు కలిపి క్లస్టర్ వారీగా ఎంపిడిఓ, తహసీల్దార్, సూపరింటెండెంట్ సమన్వయ బృందంగా నియమించాలని సూచించారు. ఈ మొత్తం సంక్షేమ పథకాల ప్రక్రియలు మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ ప్రక్రియకు సరిపడా కంప్యూటర్ లను ఏర్పాటు చేయాలని, డేటా ఎంట్రీ ఆపరేటర్ లను అందుబాటులోకి తీసుకోవాలని, ప్రతి క్లస్టర్ వారీగా ఒక సిస్టమ్ ఉండాలన్నారు. అలాగే ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రతులను, గ్రామ సభల తీర్మాన ప్రతులను సురక్షితంగా, ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ జూమ్ సమీక్షలో జనగామ ఆర్డీవో గోపీరామ్, యూనిట్ 1, 2ల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, డీఏఓ రామారావు నాయక్, డీసీఎస్ఓ సరస్వతి, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏడీ సర్వే అండ్ ల్యాండ్స్ మన్యంకొండ, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, మునిసిపల్ ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎంపిఓలు, డిప్యూటీ తహసీల్దార్ లు, ఆర్ఐలు, ఏఈఓలు, సర్వేయర్ లు, తదితరులు పాల్గొన్నారు.



## మార్కండే జయంతిని పురస్కరించుకొని... 5000/- అందించిన జంగిటివిద్యనాథ్...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శనివారం రోజు జనగామ జిల్లా బచ్చన్నపేటల కేంద్రంలో మార్కండేయ జయంతిని పురస్కరించుకొని... తన వంతు సహకారంగా బచ్చన్నపేట పద్మశాలి సంఘానికి సామాజిక సేవ కార్యకర్త... కాంగ్రెస్ నాయకులు జంగిటి విద్యానాథ్... 5000/- రూపాయలు పచ్చన్నపేట పట్టణ సంఘ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేముల బాలరాజు, మచ్చ నరేందర్, గుర్రపు బాలరాజు, భేతి కృష్ణమూర్తి, వేముల మురళి, శ్రీ రామ్ శ్రీహరి, గోలి బుచ్చిరాజు, మామిడాల పాండు, వల్లాల శ్రీనివాస్, గణపురం నాగేష్, వేముల రాములు, కుడికాల లక్ష్మణ్, వీరితోపాటు కాంగ్రెస్ నాయకులు బాలకిషన్ గౌడ్, మహాత్మ చారి పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందికి కృతజ్ఞతలు



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్తా లో పలు ప్రాంతాల్లో చెత్త పేరుకు పోయి, దుర్గంధం తో దోమలు ఎక్కువయ్యాయని పిర్యాదు చేయగా వెంటనే స్పందించి దోమల మందు, ఫాగింగ్ చేసిన మున్సిపల్ సిబ్బందికి బిజెపి నాయకులు గణేష్ ముదిరాజ్ ప్రత్యేకంగా స్పందించిన మున్సిపల్ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



# రజక సంఘం నూతన కమిటీ ఎన్నిక...!

## పాత కమిటీ విధి విధానాలు నచ్చకే నూతన కమిటీ ఏర్పాటు...!!

## .చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకెళ్తాం...!!!

## రజక సంఘం పట్టణ అధ్యక్షులు మినలాపురం చెన్నయ్య...

## ఉపాధ్యక్షులు పెళ్లిమెల్లి సురేష్ బాబు...





**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

చాకలి ఐలమ్మ పోరాట పటిమతో... జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో రజక సంఘం నూతన కమిటీని నలభై మంది సభ్యులతో... కూడిన నూతన రజక సంఘం కార్యవర్గ నియామకం జరిగింది... రజక సంఘం అధ్యక్షులుగా మినలాపురం చెన్నయ్య, ఉపాధ్యక్షులు పెళ్లిమెల్లి సురేష్ బాబు, దేవరకొండ మల్లేష్, మిల్లపురం సిద్దులు, దేవరకొండ లింగయ్య , ప్రధాన కార్యదర్శిలు గా దేవరకొండ శ్రీనివాస్, పోచంపల్లి వెంకటేష్, కోశాధికారి మిల్లపురం రాజు, సలహాదారులు పోచంపల్లి రమేష్ బాబు, పోచంపల్లి శ్రీనివాస్(బొంబాయి), దేవరకొండ బలరాం, యూత్ ప్రెసిడెంట్ పెళ్లిమెల్లి భరత్, రజక సంఘం గౌరవ అధ్యక్షులుగా, కమిటీ సమన్వయకర్త మినలాపురం సిద్దులు ను ఎన్నుకున్నారు. ఈ మేరకు చాకలి ఐలమ్మ నూతన రజక సంఘం అధ్యక్షులు మిల్లపురం చెన్నయ్య ఉపాధ్యక్షులు పెళ్లిమెల్లి సురేష్ బాబు లు మాట్లాడుతూ... ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే బచ్చన్నపేట మండలం రజక సంఘం గత 50 సంవత్సరాల నుండి మంచి పేరు ప్రఖ్యాతలతో ముందుకు కొనసాగుతుంది... కానీ కొద్ది రోజులుగా సంఘంలో జరుగుతున్న విభేదాల దృశ్య సంఘానికి అత్యంత సన్నిహితుడు చాలా కాలం సంఘానికి సేవలు అందించిన కీలక వ్యక్తి పోచంపల్లి అంజయ్య... రెండు సంవత్సరాల క్రితం మరణించడంతో... తనకు వారసులు లేకపోవడం తో ఇదే అదునుగా చేసుకొని ఓ వ్యక్తి సంఘంలోని కొంతమంది సభ్యులకు డబ్బులు, మద్యం, ఆశ చూపించి వారిని తన వైపు తిప్పుకొని ఆస్తితోపాటు సంఘాన్ని తనగుప్పెట్లో తెచ్చుకున్నాడు. సంగం పేరును భ్రష్టు పట్టించేలా సంఘంలోని కీలక వ్యక్తులుగా చలామణి అవుతున్న కొంతమంది రజక సంఘాన్ని తమ గుప్పెట్లో పెట్టుకోవడం కోసం... వీరితోపాటు మరి కొంతమంది అండ దండలతో డబ్బు, మద్యం,పరపతిని చూపించి వారిని మద్యానికి బానిసలు చేసి సంఘం సమస్యలపై ఎవరైనా మాట్లాడితే తను చెప్పిన మాట వేదంగా ప్రశ్నించే వారిపై సంఘం నుండి బహిష్కరణ, జరిమానాలు వేస్తూ సంఘాన్ని ఏకచిత్రాధిపతిగా శాసిస్తున్నాడు. బచ్చన్నపేట రజక సంఘంలోని సభ్యులు అందరూ కలిసి గతంలో సంఘం పేరుపై ఒక భవనం నిర్మించుకుంటే ఆ భవనం కూడా తన సొంతంగా భావించి సంఘంలోని సభ్యులని ఎవరిని అడగకుండా తన వ్యక్తిగత అవసరాలకు వాడుకుంటూ ఆదిపత్యం చెలాయిస్తున్నాడు. ఎవరైనా అడిగితే వారిపై దురుసుగా ప్రవర్తిస్తూ... గత సంవత్సరంలో రజకుల కులదైవమైన ఈదమ్మ, మడేల్లయ్య గుడి నిర్మాణానికి జరిగిన లెక్కలు వచ్చిన విరాళాలు ఎంత ఖర్చు పెట్టారో లెక్కలు చెప్పకుండా జాప్యం చేస్తూ... కాలం గడిపేస్తున్నారు. దీనిపై ఎన్నిసార్లు ప్రశ్నించిన సమాధానం రాకపోవడంతో సంఘంలోని కీలక వ్యక్తులు అసంతృప్తి చెంది... బచ్చన్నపేట వీరనారి చాకలి ఐలమ్మ అనే పేరు, మీద నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. ఇకనుండి ఈ సంఘానికి సంబంధించిన కార్యకలాపాలు కొనసాగిస్తామని సంఘానికి సంబంధించిన డబ్బులు లెక్కలు ఒక కమిటీ ఏర్పాటు చేసి దానిపై పూర్తి సమగ్ర విచారణ జరిపిస్తామని రాబోయే కాలంలో సంఘం అభివృద్ధి కోసం రజకుల సమస్యలపై పోరాటం చేసి రజకుల హక్కులపై కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించరు. ఈ కార్యక్రమంలో మినలాపురం కనకయ్య, పోచంపల్లి అంజయ్య, మినులాపురం శ్రీధర్, దేవరకొండ మల్లేష్, మేద్చల్మీ వెంకటయ్య, మినలాపురం రవి, మినలాపురం సాయిలు, మినలాపురం శ్రీహరి, మిలాపూర్ పాల్గొన్నారు.

# మృతిరాలికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేసిన మాజీ ఎంపీపీ



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన జిల్లాల వెంకటయ్య సతీమణి జిల్లాల సుభద్ర రామన్నపేట లో నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిగా వారి పార్థివదేహానికి పూలమాల వేసి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేసి కుటంబ సభ్యులను రామన్నపేట మండలం మాజీ ఎంపీపీ పూస బాలమణి బాలనర్సయ్య జిల్లా నాయకులు పూస బాలకిషన్ పరామర్శించి మనోధైర్యం చెప్పారు.వారి వెంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్ద గోని వెంకటేశం మందడి గోపాల్ రెడ్డి,పాదం సత్యనారాయణ, కొండం లింగారెడ్డి, మల్లం మల్లయ్య మండల జానీ, బంధారపు వెంకటేష్, గర్ధాస్ రాగోలు, కేస కిరణ్, రాధారపు మహేష్,కనకబోయిన వెంకటేష్, కంబాలపల్లి నర్సింహా, పబ్బు మచ్చేందర్ , కేస సందీప్, పాల్గొన్నారు

# విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం.

**నడిగూడెం, అక్షిత న్యూస్ :**



నేడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నడిగూడెం గ్రామంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మండల విద్యుత్ అధికారి సైదయ్య శనివారం తెలిపారు.నడిగూడెం సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి నడిగూడెం టౌన్ ఫీడర్ 11కేవీ లైన్ కు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలు తొలగించే కార్యక్రమం ఉన్నందున అంతరాయం ఏర్పడుతుందని. వినియోగదారులు సహకరించాలని కోరారు.

# ‘జయ’ లో సంక్రాంతి ముగ్గులతో సంబరాలు



సూర్యాపేట

సూర్యాపేట జయ ఒలంపియాడ్ పాఠశాలలో శనివారం సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలో పాఠశాల విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని ప్రాంగణాన్ని రంగు రంగుల ముగ్గులతో అలంకరించారు. పోటీలో దాదాపు 500 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. పోటీ అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు బింగి. జ్యోతి, జెల్లా.పద్మ లు మాట్లాడుతూ విద్యార్థులకు చదువులు ఆటపాటలే కాకుండా సంస్కృతి సాంప్రదాయాలు మరియు పండుగల విశిష్టతల గురించి తెలుసుకొనుటకు ఇలాంటి కార్యక్రమాలుఉపయోగపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు సంక్రాంతి పండుగ విశిష్టతను తెలిపే విధంగా హరిదాసులు, గంగిరెద్దులు, పతంగులను ముగ్గులలో రంగు రంగులతో వేసి, పాఠశాల ప్రాంగణం అంతా ఆహ్లాదకర వాతావరణం ఏర్పడేలా చేసారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ప్రజలందరికి భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపిన మారబోయిన రవియాదవ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



శేరిలింగంపల్లి, నియోజకవర్గం మసీద్ బండ బి. ఆర్. ఎస్ సీనియర్ నాయకుడు మారబోయిన రవి యాదవ్ సంక్రాంతి పండుగ సందర్భంగా మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికీ భోగి,సంక్రాంతి మరియు కనుమ శు భాకాంక్షలు ముఖ్యంగా గాలిపటం కు వాడుతున్న చైనా మాంజ దారాలు రోడ్డు పై వెళ్లే వ్యక్తులకు కానీ పిల్లల కు గాని తగిలితే ఇక అంతే సంగతులు,చేతులు తెగడం మేడలు తెగడం వంటి ప్రాణపాయము, ప్రాణాలు కోల్పోపోవడం జరుగుతుంది.కాబట్టి పిల్లల్ని జాగ్రత్త గా చూసుకోవడం మన అందరి బాధ్యత.అని రవియాదవ్ తెలిపారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ , కొమిరిశెట్టి ఫౌండేషన్ ముత్యాల ముగ్గుల పోటీలు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఈరోజు శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో గల బాపునగర్ నందు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము"అని అన్నారు. ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపు పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటి లోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీర భంగిమలలో పనిచేయవలసి ఉటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు అని అన్నారు. ఈ పోటీలలో 25 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాలు తన్వీర్ బేగం, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ భోధనతో మెరుగైన ఫలితాలు సాధించాలి

## -రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటిశ్రీనివాసరెడ్డి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజా ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నదని అందులో భాగంగా సుమారు 30 వేల పైచిలుకు ఉపాధ్యాయ పోస్టులను మరో 20 వేల పైచిలుకు పదోన్నతులను అలాగే బదిలీలను చేసి ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఉపాధ్యాయులు కూడా ఉత్తమ విద్యా బోధనను అందించి మెరుగైన ఫలితాలు సాధించి విద్యారంగంలో తెలంగాణకు మంచి పేరు తేవాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఖమ్మం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పిఆర్టియు తెలంగాణ ఖమ్మం జిల్లా శాఖ క్యాలెండర్ ను ఆవిష్కరిస్తూ వారు మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన కొన్నాళ్లలోనే భాషా పండితుల అప్ గ్రేడేషన్తో పాటు ప్రతి క్యాడర్లోని ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇచ్చి పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూసిందని అవసరమైన మేరకు సర్దుబాటు చేసి గతంలో ఉన్న ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిని కనిష్టంగా చేసిందని అలాగే ఉపాధ్యాయులు కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య మెరుగయ్యేలా చూసి ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పిఆర్టియు తెలంగాణ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొమ్మినేని అనిల్ కుమార్ పలు ఉపాధ్యాయ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు హరిప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ రాష్ట్ర బాధ్యులు పోట్ల నాగేశ్వరరావు దుబాకుల శ్రీనివాసరావు కుదుస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు భూక్య వీరేంద్ర నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు సోందు రాష్ట్ర గౌరవ సలహాదారులు కృష్ణారావు నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు జిల్లా కాంగ్రెసు నేతలు కొడాలి గోవిందరావు తుళ్లూరు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సాయం అందజేత



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం నిధాన్ పల్లి గ్రామానికి చెందిన నారపాక చంద్రమ్మ అనారోగ్యంతో మరణించారు. వారి మృతదేహానికి గ్రామ తాజా మాజీ సర్పంచ్ గుత్తా నరసింహారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.

# నాయి బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవ సంఘము జిల్లా అధ్యక్షులుగా మాదారపు హరినాథ్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా మాదారపు హరినాథ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా హరినాథ్ మాట్లాడుతూ నావే నమ్మకం ఉంచి నన్ను జిల్లా అధ్యక్షులుగా ఎందుకు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘం వారికి ఎటువంటి సమస్య వచ్చిన తక్షణమే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పొం గులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తారని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# చేనేతల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



చేనేతల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పున్నా రమేష్ అన్నారు. శనివారం మీడియా మిత్రులతో మాట్లాడుతూ తెలంగాణలో చేనేతలకు రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం పథకం ప్రారంభించిందని తెలిపారు. 2024-25 సంవత్సరంలో 168 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. చేనేత కార్మికునికి సంవత్సరానికి 18 వేల రూపాయలు అనుబంధ కార్మికులకి 6000 వారి ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు. చేనేతల కష్టాలు తెలుసుకొని అభయ హస్తం పథకం జీవోను ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ నేతన్న పొదుపు పథకం, నేతన్న బీమా, నేతన్న భరోసా పథకాలకు సంబంధించి జీవోను ప్రభుత్వం విడుదల చేసిందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, శైలజ రామయ్యర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# లక్ష డప్పులు వేయి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## -మాదిగలంతా భారీ ఎత్తున తరలిరావాలి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



రామన్నపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు దుబ్బరామకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలుగా గౌరవ మాన్యశ్రీ మందా కృష్ణ మాదిగ నేతృత్వంలో ఎన్నో పోరాటాలు చేశామని, సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఫిబ్రవరి 7న నిర్వహించ తలపెట్టిన లక్ష డప్పులు వేయి గొంతుల కార్యక్రమం విజయవంతం చేయుటకై మండలంలోని ప్రతి మాదిగ బిడ్డ ఇప్పటినుండే సన్నద్ధం కావాలని కోరారు. వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమం విజయవంతం చేయడం కొరకు నూతన మండల కన్వీనర్ గా నోముల చిరంజీవి , కో కన్వీనర్ గా గ్యార కృష్ణ, కొమ్ము నరసింహ, కక్కిరేణి రవీందర్, గార్లను నియమించడం జరిగింది. ఈ సమావేశములో నియోజకవర్గ ఇన్చార్జ్ మేడి శంకర్ మాదిగ, సీనియర్ నాయకులు ఈర్లపల్లి మల్లయ్య మాదిగ, కక్కిరేని పాపన్న మాదిగ, మాజీ ఎంపీపీ కక్కిరేణి విజయ్, జిల్లా కార్యదర్శి మండల ఇన్చార్జి నల్ల స్వామి మాదిగ, మాదిగ కళామండలి జిల్లా ఉపాధ్యక్షులు నకిరేకంటి రవి, కందాల దేవేందర్, కక్కిరేణి రవీందర్, నోముల యాదగిరి, వంగాల సాయి, ఇర్లపల్లి శివ, నల్ల మచ్చేందర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గా జమ్ము రమేష్



**శాలిగౌరారం, అక్షిత ప్రతినిధి :**

శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన తాజా మండల బిజెపి పార్టీ అధ్యక్షులు జమ్ము రమేష్ బిజెపి పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ గా ఎన్నికయ్యారు. రమేష్ 4 పర్యాయాలు శాలిగౌరారం మండల బిజెపి పార్టీ మండల అధ్యక్షులుగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేశారు. అయన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం జిల్లా కౌన్సల్ మెంబర్ గా నియమించింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ జిల్లాలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానారు.

# ప్రజాస్వామ్య ఖూనికే జమిలి ఎన్నికలు?

## సిపిఎం నాయకులు వెంకటేశ్వర్లు, రవినాయక్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

భవిష్యత్తులో బలమైన ప్రజా ఉద్యమం ఉధృతం చేయడానికి, కార్యక్రమాలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వీరెపల్లి వెంకటేశ్వర్లు, మిర్యాలగూడ మండల కార్యదర్శి ఎం.రవినాయక్ శనివారం మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలో వచ్చిన నాటి నుండి కార్మికులు, రైతులు, పేద ప్రజ వ్యతిరేక విధానాలను తీసుకువస్తూ రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి తప్పుడు పద్ధతుల్లో పరిపాలన చేస్తున్నటువంటి బిజెపి ప్రభుత్వంపై సమరశీల ఉద్యమాలకు పోరాటాలకు సన్నద్ధం కావాలని కార్యకర్తలకు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు అదేవిధంగా బిజెపి మతోన్మాద కార్పొరేట్ విధానాలను విడనాడి ప్రభుత్వ సంస్థలన్నీటిని కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పగించే పద్ధతిని ఉపసంహరించుకోవాలని నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేయడం కోసం మోడీ ఇచ్చిన హామీని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలను ఇవ్వాలని భారత రాజ్యాంగాన్ని అవమాన పరీక్షించిన అమిత్ షా ను దేశం నుండి తరిమికొట్టాలని మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజల మధ్య వైషమ్యాలని పెంపొందించి పాలన సాగించాలని దుర్బుద్ధి విడనాడాలని అదేవిధంగా రాష్ట్రాల హక్కులను కాల రాయడం బిజెపి ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని మణిపూర్లో గిరిజన తెగల మధ్య శాంతిని నెలకొల్పాలని బిజెపిలో చేరిన వెంటనే అవినీతి,అక్రమాల కేసులను రద్దు చేయడం అదానిపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయకుండా తాత్సారం చేయడం మోడీ ప్రభుత్వానికి సిగ్గుచేటని దొంగను వెంటబెట్టుకొని మోడీ దొంగ దొంగ అని అర్చినట్టుగా ఉందని విమర్శించారు. మోడీ మూడోసారి అధికారంలో వచ్చిన వెంటనే ఒకే దేశం ఒకే ఎన్నిక పేరుతో ఎన్నికలలో దుబార ఖర్చులను తగ్గించాలని పేరుతో జమిలీ ఎన్నికలు తీసుకురావడం భారత రాజ్యాంగాన్ని ఖూని చేయడమేనని, నియంతృత్వం విధానాలను కార్పొరేట్ పెట్టుబడుదారి విధానాలను అమలు చేయడం కోసం ఒకే దేశం ఒకే ఎన్నిక పేరుతో అధ్యక్ష తరహాపాలన తీసుకురావడం కోసం బిజెపి తప్పుడు పద్ధతిలో పార్లమెంటులో చట్టం చేయడం కోసం తీవ్ర కుటీల ప్రయత్నాలు చేస్తున్నదని ఎటువంటి తప్పుడు పద్ధతులను మానుకోవాలని, అదేవిధంగా బిజెపి అధికారంలో వచ్చిన నాటి నుండి మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మహిళలపై దాడులు దౌర్జన్యాలు నిత్యకృత్యంగా మారాయని అనేక కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు కట్టు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్లను తీసుకువచ్చి 12 గంటల పనిచేయాలని అదేవిధంగా యూనియన్లు పెట్టుకునే హక్కు లేకుండా చేయాలని దేశంలో గిరిజనులకు హక్కు లేకుండా అటవి హక్కుల చట్టాన్ని తుంగలో తొక్కి దేశ సంపదనన్నిటిని భూగర్భ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పజెప్పితో ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని నీరుగారుస్తూ అంబానీ, అదాని జపం చేస్తున్న పరిస్థితి ఉన్నదని, రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణాలను పూర్తిస్థాయిలో మాఫీ చేయలేదని అదేవిధంగా రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయాలని కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరారు. కమిటీల పేరుతో కాలయాపన చేయడం సరిగాదని దేశంలో ఉన్నదని అందుకోసం దేశ భవిష్యత్తు ఎర్రజెండాపై ఆధారపడి ప్రజా పోరాటాలపై ఆధారపడి దేశంలో కార్మికులు, కర్షకులు, పేద ప్రజలు వ్యవసాయ కూలీలను కాపాడుకునే ఆలోచనలు చట్టాలు హక్కులు ప్రజా రంజక పాలన అందించే అవకాశం కేవలం ఎర్రజెండాలకే ఉంటుందన్నారు.

అదేవిధంగా భూపోరాటాలు, వేలాదిమంది గూడు లేని ప్రజలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని పెద్ద ఎత్తున అనేక ప్రభుత్వ నిర్బంధాలను ఎదుర్కొని పోరాటం నిర్వహిస్తుంది ఎర్రజెండా మాత్రమేనన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తి మెండుగా ఉన్నదని ఆనాడు పోరాటం చేసిన అమరవీరుల స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కన్నెకంటి రామకృష్ణ, వస్కుల సూర్యం, పిల్లి సైదులు, గౌస్, నీరజ, వెంకన్న పాల్గొన్నారు.



# అందరి సహకారంతో జూ పార్క్ అభివృద్ధి

## మంత్రులు,కొండా సురేఖ,పొన్నం ప్రభాకర్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కాకతీయ జంతు సంరక్షణ శాల (జూ పార్క్ )లో ప్రజా సందర్శనార్థం రెండు పులులను,అడవి దున్నలను విడుదల చేసిన రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ,రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ,వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,మేయర్ శ్రీమతి గుండు సుధారాణి పీసీసీఎఫ్ వైల్డ్లైఫ్ తెలంగాణ అధికారి యెలుసింగ్ మేరు ఈ సందర్భంగా అందరూ జూ మొత్తం కలియతిరిగి పరిశీలించారు.రెండు పులులకు కరీనా, శంకర్ గా నామకరణం చేశారు.ఎంతో చరిత్ర కలిగిన వరంగల్ జూ పార్క్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు.ప్రజల సందర్శనార్థం పార్క్ ఆవరణ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని,ప్రజల ఆహ్లాదం వినోదం కోసం మేము ఎప్పుడు



సిద్ధంగా ఉన్నామని తెలిపారు.కాకతీయ జంతు ప్రదర్శనశాల సంరక్షణ లో మంత్రులు,ఎమ్మెల్యే,చైర్మన్,మేయర్ ఆర్థికపరమైన సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర ఈసి మెంబర్ ఇ.వి శ్రీనివాస్,డీఎఫ్ఓ లావణ్య,సీసీఎఫ్ భద్రాద్రి సర్కిల్ అధికారి భీమా నాయక్,నెహ్రూ జూలాజికల్ పార్క్ డైరెక్టర్ సునీల్,వరంగల్ డి ఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్,విజిలెన్స్ డీఎఫ్ఓ ముకుంద్ రెడ్డి,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



